RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :315 గురువారం, మార్చి 12, 2026, పేజీలు -20 వెల :5/-

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

- డిసెంబర్ 9లో కాలనీ నిర్మాణం పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు
- వెలుగుమట్ బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) : కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. -మిగతా2లో

# తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా



- -రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం
- -సిఎం రేవంత్ తదితరుల హాజరు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) : తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం 2

# ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే



- -కడియం, దానంలకు క్లీన్‌చిట్
- వారు పార్టీ మారినట్లు ఆధారాల్లేవు
- -తుది తీర్పు వెలువరించిన స్పీకర్ ప్రసాదరావు
- -తీర్పును స్వాగతించిన దానం, కడియం
- నేడు సుప్రీంలో కేసు తుది విచారణ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) : పార్టీ మారాన్ని పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసును స్పీకర్ మొత్తంగా కొట్టివేశారు. తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. -మిగతా2లో

# ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి



- -కడియం, దానంలకు క్లీన్‌చిట్‌పై కెటిఆర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) :పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే 2

# తాను పార్టీ మారలేదు.. కాంగ్రెస్‌లో చేరలేదు



- -బిఆర్ఎస్ ఏనాడూ అలా నోటీసులు ఇవ్వలేదు
- -కెసిఆర్ అంటే ఇప్పటికీ గౌరవం ఉంది
- -తనపై ఫిర్యాదు చేసే అధికారం కౌశిక్ రెడ్డికి ఎక్కడిది
- -స్పీకర్ తీర్పును స్వాగతించిన దానం నాగేందర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) : తాను బిఆర్ఎస్ ప ఆర్టీ మారలేదని, అలాగే తాను పార్టీ మారానని ఏనాడు పార్టీ నుంచి నోటీసులు రాలేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. నిస్పీకర్ అనర్హత విషయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని దానం నాగేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపీగా పోటీ చేయడం తన వ్యక్తిగత విషయమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఏరోజు పనిచేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తనకు ఎప్పుడూ విప్ ఇవ్వలేదని -మిగతా2లో

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

-కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని -గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం -అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి -రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు -విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని -కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) :ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ 2

# బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు.. కేసీఆర్‌నే నా పార్టీలోకి ఆహ్వానిస్తా



డాడీ, మోదీ, రేవంత్ రెడ్డిలే తన రాజకీయ ప్రత్యర్థులన్న కవిత
కష్టకాలంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా అండగా నిలవలేదని ఆవేదన
జైలు జీవితం తనను జగమొండిగా మార్చేసిందన్న జాగృతి అధ్యక్షురాలు
వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగే వరకు దీక్ష కొనసాగిస్తానని స్పష్టీకరణ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) : తాను తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అవసరమైతే తన తండ్రి కేసీఆర్‌నే తన జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తానని ఆమె వ్యాఖ్యానించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఖమ్మం నుంచి తనను పోలీసులు బలవంతంగా తరలించిన తర్వాత హైదరాబాద్‌లో ఆమె మరోసారి దీక్షకు దిగారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తన రాజకీయ పోరాటం డాడీ (కేసీఆర్), మోదీ,రేవంత్ రెడ్డిలతోనే ఉంటుందని తేల్చి చెప్పారు. పార్టీ నిలబడాలంటే ప్రత్యర్థులతో -మిగతా2లో

# స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు


ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్‌పై బండి సంజయ్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) : కడియం శ్రీహరి, దానం నాగేందర్ లపై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ డిస్మిస్ చేయడం దారుణమని కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో.. 2

# విరిగిన విమాన ల్యాండింగ్ గేర్

-రన్‌వేపై థాయి విమానానికి తప్పిన ముప్పు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : సాంకేతిక సమస్య, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తరచూ విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తో -మిగతా2లో

# హాస్టళ్లపై గ్యాస్ సరఫరా ఎఫెక్ట్



తగ్గిన ఫుడ్ ఐటమ్స్ సరఫరా

తెలంగాణ పత్రిక ప్రతినిధి : మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం హైదరాబాద్‌లోని హాస్టల్స్‌పై పడింది. ఇరాన్- ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య గ్యాస్ సంక్షోభం వాటిల్లిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుత హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా తగ్గింది. ఐటీ కారిడార్‌లో గ్యాస్ సరఫరా తగ్గడంతో ఫుడ్ ఐటమ్స్ తగ్గించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలవడంతో హాస్టల్ యాజమాన్యాలు ఆందోళనలో ఉన్నాయి..-మిగతా2లో

# ఎల్‌బీ స్టేడియంలో 15న రంజాన్ ఇఫ్తార్ విందు

దావత్-ఎ-ఇఫ్తార్ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్



తెలంగాణ పత్రిక ప్రతినిధి :రంజాన్ ఇఫ్తార్ ఏర్పాట్లను వేగవంతంగా చేపట్టి నిర్దేశించిన సమయానికి అందించాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అధికారులను ఆదేశించారు రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈ నెల 15న ఎల్‌బీ స్టేడియంలో దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, -మిగతా2లో

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

-మొదటిపేజీ **తరువాయి :** ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

## ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

-మొదటిపేజీ **తరువాయి :** ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు. ఇది కేవలం తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఉపయోగించే ఉదాహరణ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను లాభాల కోసం మార్చుకుంటే.. స్పీకర్ దానికి ఆమోద ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసానికి దెబ్బ అని అన్నారు.

## స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

-మొదటిపేజీ **తరువాయి :** శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంత కంటే పాపమని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినప్పటికీ అనర్హత వేటు వర్తించకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేసినా పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. గాంధీభవన్‌లో సంసారం చేస్తూ.. కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటు అని బండి సంజయ్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించింది నిజం కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి దీనిపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. శాసన వ్యవస్థపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కోల్పోయేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని బండి సంజయ్ అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కాంగ్రెస్ ఆఫీసులో బంధించాలని చూస్తున్నారని ఆరోపించారు. శాసనసభ స్పీకర్? స్వతంత్ర్యంగా వ్యవహరించాలే తప్ప డూప్లికేట్ గాంధీ కుటుంబానికి తాబేదారులా వ్యవహరించకూడనది సూచించారు.

## విరిగిన విమాన ల్యాండింగ్ గేర్

-మొదటిపేజీ **తరువాయి :** ఇది ఇలా ఉంటే.. తాజాగా హైదరాబాద్ నుంచి బయలుదేరిన విమానంకి పెను ప్రమాదం తప్పింది.హైదరాబాద్ నుంచి థాయిలాండ్ బయల్దేరిన ఎయిరిండియా విమానానికి (బోయింగ్ 737) ప్రమాదం తప్పింది. బుధవారం ఫుకెట్ ఎయిర్ ఫోర్టులో ల్యాండ్ అయిన వెంటనే నోస్ వీల్ (ఫ్రంట్ ల్యాండింగ్ గేర్) ఊడిపోయింది. దీంతో విమానం రన్ వే నుంచి పక్కకు జారింది. వెనుక టైర్ కూడా పేలిపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానం తక్కువ వేగంతో ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. ఈ విమానంలో ఉన్న 133 మంది ప్రయాణికులు క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

## హాస్టళ్లపై గ్యాస్ సరఫరా ఎఫెక్ట్

-మొదటిపేజీ **తరువాయి :** కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలవడంతో హాస్టల్ యాజమాన్యాలు ఆందోళనలో ఉన్నాయి.. ఈ అంశంపై హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిందని.. కావల్సినంత గ్యాస్ సరఫరా లేదన్నారు.. ప్రస్తుతం నగరంలో పదకొండు వేల హాస్టల్స్ ఉన్నాయని.. లక్షల మంది హాస్టల్స్‌లో ఉన్నారన్నారు.. ఎడ్యుకేషన్.. హాస్పిటల్‌కు సంబంధించిన హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా చేస్తున్నారని చెప్పారు.. 'కమర్షియల్ గ్యాస్ ఇవ్వకుంటే.. డొమెస్టిక్ గ్యాస్ రోజుకి ఒకటైన ఇవ్వాలని కోరారు.. అధికారులతో మాట్లాడాం.. రెస్పాన్స్ లేదు.. గ్యాస్ ఎక్కువగా కన్సంప్షన్ అయ్యే ఫుడ్ ఐటమ్స్ తగ్గిస్తున్నాం.. చపాతి దోశ వంటి ఐటమ్స్ తగ్గిస్తామని చెప్పాం.. హాస్టల్స్ మూసేసే పరిస్థితి రాదని అనుకుంటున్నాం..' అని హాస్టల్ యాజమాన్యాలు వెల్లడించాయి.

## ఎల్‌బీ స్టేడియంలో 15న రంజాన్ ఇఫ్తార్ విందు

-మొదటిపేజీ **తరువాయి :**ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిలతో కలిసి మంత్రి వివిధ శాఖల అధికారులతో ఎల్‌బీ స్టేడియంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది తన మొదటి రంజాన్ దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమమని, దీనిని ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సహకారం, సమన్వయంతో కలసి పని చేయాలని సూచించారు. కార్యక్రమానికి భద్రతా ఏర్పాట్లు, ఆహార భద్రతా ప్రమాణాలు, సరిపడా ఆహార సరఫరా, తగిన సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి, ఇతర ప్రముఖులతో కలసి మంత్రి శాఖల వారిగా చేపట్టబోయే ఏర్పాట్లపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశర చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కమిషన్ చైర్మన్లు, సభ్యులు మరియు మతపెద్దలు ఈ వేడుకలకు హాజరుకానున్నారని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఇఫ్తార్ కు సుమారు పదివేల మంది పాల్గొనే అవకాశం ఉందని ఆ దిశగా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యంగా ప్రోటోకాల్ తప్పక పాటించాలని సూచించారు. గత క్రిస్మస్ డిన్నర్ సందర్భంగా ఎల్బీ స్టేడియంలో వివిధ శాఖలు సమన్వయంతో చేసిన సమర్థవంతమైన ఏర్పాట్లకు మంత్రి అభినందనలు తెలియజేస్తూ, అదే ఉత్సాహంతో పని చేయాలని అధికారులకు సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లను మరింత మెరుగ్గా ఉండేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు .పోలీస్ శాఖ ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, పార్కింగ్ సౌకర్యం, ట్రాఫిక్ మళ్లింపు చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ స్టేజి, గ్యాలరీలు, బ్యారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇఫ్తార్ వేడుకలకు వచ్చేవారికి ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నం కాకుండా సరిపడా ఆహార కౌంటర్లు, తగిన సంఖ్యలో సర్వర్లు, త్రాగునీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . అలాగే నాణ్యత ప్రమాణాలతో ఆహార పదార్థాలు ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందుగా ఆహార భద్రత పరీక్షలు చేపట్టాలని అలాగే వంటలు చేసే ప్రాంతంలో పరిశుభ్రత కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

-మొదటిపేజీ **తరువాయి :** డిసెంబపట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు.వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. వెలుగుమట్ల పేదలను కొన్ని ముఠాలు మోసం చేశాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భూదాన్ ట్రస్టు సభ్యులుగా చెప్పుకొని కొందరు మోసం చేసినట్లు ఆరోపించారు. ఇన్నాళ్లు కోర్టులో ఉన్నందువల్లే వెలుగుమట్లలో సదుపాయాలు కల్పించలేకపోయినట్లు తెలిపారు. కోర్టు తీర్పు మేరకే ఇక్కడి భూముల్లో ఉన్నవారిని కలెక్టర్ ఖాళీ చేయించాల్సి వచ్చిందన్నారు. ఖాళీ చేయించే సమయంలో పేదలపై ఒక్క లాఠీ దెబ్బ పడొద్దని చెప్పామన్నారు. భూదాన్ భూములను ఎప్పటికైనా పేదలకే ఇవ్వాలని నిర్ణయించినట్లు వివరించారు. ఏ జిల్లా వారైనా సరే.. ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వెలుగుమట్లలో 412 మందికి న్యాయం చేస్తున్నామన్నారు. ఇక్కడి భూదాన్ భూముల్లో 311 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు చెప్పారు. మరో 101 మంది తమకు సొంత స్థలం ఉందని.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అడిగారని వివరించారు. వెలుగుమట్ల భూముల విషయంలో కొందరు మొసలి కన్నీరు కార్చారు. పదేళ్లు అధికారంలో ఉండి పేదలకు ఇంటి పట్టాలు ఎందుకు ఇవ్వలేదు? పేదల పట్ల జాలి ఉంటే వారికి సాయం ఎందుకు చేయలేదు. మళ్లీ అధికారంలోకి వస్తామని కొందరు పగటి కలలు కంటున్నారు. పేదల కష్టాలు తెలిసిన నిజమైన ప్రజా ప్రభుత్వం మాది. వెలుగుమట్లలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తాం. లబ్దిదారుల ఇళ్ల నిర్మాణం కంటే ముందే సదుపాయాలు పూర్తి చేస్తాం' అని పొంగులేటి అన్నారు.

# ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే

-మొదటిపేజీ **తరువాయి :** వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తుది తీర్పును ప్రకటించారు. తాజా విచారణలో తాము ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దానం, కడియం వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్.. వీరిద్దరినీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. అనర్హత వేటు పిటిషన్లను కొట్టేశారు. దీంతో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు ఊరట లభించినట్లయ్యింది. ఇదిలాఉంటే.. గురువారం సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై విచారణ జరగనుంది. ఇప్పటికే పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసు మళ్లీ విచారణకు వచ్చేలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తీర్పు వెలువరించారు. ఇప్పటికే 8మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరికి క్లీన్ చిట్ ఇవ్వండతో మొత్తం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. అయితే టెక్నికల్‌గా ఇది రుజువు కాకపోవడంతో దీనిని స్పీకర్ తిరస్కరించారు. ఈ క్రమంలో నేటి సుప్రీం విచారణలో ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

# తాను పార్టీ మారలేదు..కాంగ్రెస్‌లో చేరలేదు

-మొదటిపేజీ **తరువాయి :** ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ సంచలన తీర్పు వెలువరించారు. రెండు పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరు సభ్యులు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. దీంతో దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు బిగ్ రిలీఫ్ లభించింది. ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. 'నేను కేసీఆర్‌కు జవాబుదారీగా ఉంటాను.. ఇన్ని రోజులు నాపై ఫిర్యాదు చేసిన వాళ్ల గురించి మాట్లాడలేదు. నాపై ఏ అధికారంతో ఫిర్యాదు చేశారని ఇప్పుడు అడుగుతున్నాను. నాపై కొందరు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేశారు. స్పీకర్ పరిధిలో నేను ఏ తప్పూ చేయలేదు. తీర్పు ఎలా ఉన్నా నాకు ఒకే. ఉప ఎన్నికలకు వెళ్లాల్సి వస్తే సిద్ధమే. పాదయాత్ర చేసి మళ్ళీ గెలుస్తాను. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను. ఉపఎన్నిక వస్తె భయపడేది లేదు. పోటీ చెయ్యడానికి జీనా బితిప। స।జీటా. నేను కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు.. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చెయ్యలేదు. హైదరాబాద్ వాసిగా నాకు ఎప్పటికైనా ఎంపీ అవ్వాలని నా కోరిక.. అందుకే నేను ఎంపీగా పోటీ చేశానని తీర్పు తరవాత మీడియాతో వెల్లడించారు. తనకు క్రమశిక్షణ పరంగా ఏవైనా చర్యలు తీసుకోవాల్సి ఉంటే కెసిఆర్‌కు అధికారం ఉందన్నారు. తనపై కేసు వేయడానికి కౌశిక్ రెడ్డి ఎవరని అన్నారు. తనకు కెసిఆర్ అంటే గౌరవం ఉందన్నారు.

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

-మొదటిపేజీ **తరువాయి :** బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోడీ అన్నారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

# బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు.. కేసీఆర్‌నే నా పార్టీలోకి ఆహ్వానిస్తా

-మొదటిపేజీ **తరువాయి :** లేఖ లీకైనప్పటి నుంచి కేసీఆర్, కేటీఆర్‌లతో తాను మాట్లాడలేదని, కేవలం తల్లితో మాత్రమే ఎమోషనల్‌గా టచ్‌లో ఉన్నానని వెల్లడించారు. 2022లో తనపై కేసు నమోదైనప్పటి నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానని, ఆ సమయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు."జైలు జీవితం నన్ను జగమొండిని చేసింది. నా ఈ పరిస్థితికి కారణమైన వారు కచ్చితంగా అనుభవిస్తారు" అని కవిత హెచ్చరించారు. భవిష్యత్తులో తెలంగాణ అస్తిత్వమే మదర్ బోర్డుగా పనిచేసే కొత్త పార్టీ వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం రాజ్యాంగం పట్టుకుని మాట్లాడే రాహుల్ గాంధీ, పేదల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ఆమె ప్రశ్నించారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితులకు న్యాయం చేయాలంటూ కవిత చేపట్టిన దీక్షను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున భగ్నం చేసి ఆమెను హైదరాబాద్‌కు తరలించారు. అయితే బాధితులకు కొత్త ఇళ్లు కట్టించి, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు తన నిరాహార దీక్ష ఆపబోనని కవిత స్పష్టం చేశారు. భూముల రేట్లు పెరగడంతో పెద్దలకు కట్టబెట్టేందుకే పేదల ఇళ్లు కూల్చేశారని ఆమె ఆరోపించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటు కట్ల చంద్రశేఖర్ రెడ్డి

**-పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్ల పంపిణీ**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చి 11 (తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంటలో ఉన్న న్యూ నేషనల్ హైస్కూల్, ప్రభుత్వ పాఠశాల, చందానగర్ లోని సరస్వతి విద్యా మందిర్, పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సామాజిక కార్యకర్త కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పరీక్షలకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పెన్‌లు, పెన్సిళ్లు, స్కేలు, ఎరేజర్‌లు తదితర విద్యా సామగ్రితో కూడిన పరీక్షా కిట్లను అందజేశారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ముందుకు సాగాలంటే విద్య ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు,



పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యతోనే మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల నిర్వహణాధికారులు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ఎంతో ఉపయుక్తమని



తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానికులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు..

# మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత





**-రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 11,(తెలంగాణ పత్రిక)

మహిళా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి గ్రామైఖ్య సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ క్రమంలో 30 లక్షల రూపాయల వ్యయంతో 3 గ్రామైఖ్య సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో 35 భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తూ మహిళలను ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించి, బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రుణం పొందిన స్వయం సహాయక సంఘాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణం పొంది తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. మహిళలు తాము చేపట్టిన వ్యాపారాలను క్రమ పద్ధతిలో నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ మండలానికి 753 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 200 ఇండ్లు స్లాబ్ స్థాయిలో ఉన్నాయని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులకు వచ్చే విడతలో అందించడం జరుగుతుందని తెలిపారు. 15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని, భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జైపూర్ మండలంలో చేపట్టిన 1 వెయ్యి 250 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ప్లాంట్ ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోయిన పట్టాదారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా దాదాపు 13 వేల కోట్ల రూపాయలతో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలతో చెన్నూర్ నుండి హైదరాబాద్ వరకు బస్సు సర్వీసులను నిర్వహించడం జరుగుతుందని, అదనంగా మరొక బస్సు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రజా సంక్షేమంలో భాగంగా గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపల్ కార్పొరేటర్లు/కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని 39 మంది కళ్యాణలక్ష్మి /షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. నిరుపేద ఆడపడుచులకు వివాహానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మండలంలో ఇప్పటివరకు 375 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ....**

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా అదనపు ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలలో కార్యాలయ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహిళా సమాఖ్య భవనాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చర్యలు చేపట్టడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములను చేయడం జరిగిందని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలను 3 శాతం విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘాల మహిళలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు వార్షిక క్రీడోత్సవాల్లో అథ్లెటిక్స్ పోటీలు



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 మార్చి

పోలీసు వార్షిక క్రీడోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం ఉదయం మెదక్ సింథటిక్ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పరుగుపందేలు, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం పెరగడంతో పాటు విధుల్లో చురుకుదనం పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు అభినందనలు తెలియజేశారు.

## నర్సంపేట నుండి శ్రీశైలం కి స్పెషల్ టూర్ ప్యాకేజి బస్సు

నర్సంపేట మార్చి 11 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి శ్రీశైలం, మహానంది, బనగానపల్లె, యాగంటి, అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం స్వర్ణగిరి దర్శనాల కొరకు సూపర్ లగ్జరి బస్సు ఈనెల 13/03/2026 శుక్రవారం రోజు బయలుదేరనున్నట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఒక ప్రకటనలో తెలియజేసారు. టికెట్ ధర ఒక్కరికి 2500/-, 3రోజుల ప్రయాణం ఉంటుంది.ముందస్తుగా సీట్ల బుకింగ్ కొరకు 9704644543,9989038476నెంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

## శుభ్రం చేయించి క్లోరినేషన్ చేసిన మంచి నీటి ట్యాంకులు



తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 11)

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని బుధవారం దమ్మపేట పంచాయతీ పరిధిలో గల ఏడు మంచి నీటి ట్యాంకులలో పేరుకుపోయిన పూడికను తీయించి, బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించారు. ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయడమే తమ లక్ష్యమని, గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, నీటిని వృథా చేయకుండా, పొదుపుగా వాడుకోవల్సిన మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ నీటిని కాపాడుకునేందుకు వారి వంతు ప్రయత్నం చేయాలని అన్నారు. నీటి పొదుపు పట్ల మరింత బాధ్యతగా ఉండాలని, ఇతరులకు అవగాహన కల్పించడంలో ముందుండాలని, నీటి సరఫరా అంతరాయం రాకుండా ప్రతీ నెల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయిస్తున్నాము అని పంచాయతీ పాలక వర్గ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, గ్రామస్తులు దేవయ్య, శంకరగిరి అయ్యప్ప, చిలకా శ్రీను, పంపు ఆపరేటర్లు రాంబాబు, అన్నవరం, అజీజ్, రాఘవులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధరామేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగింపు

భిక్కనూరు మార్చి 11 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



మండల కేంద్రంలో దక్షిణ కాశీగా భాసిల్లుతున్న శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభూలింగ మహాక్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు 5 రోజుల పాటు ఘనంగా నిర్వహించారు, ఈఉత్సవాలకు జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు,ఈ వేడుకల్లో భాగంగా 5వ రోజు బుధవారం పూర్ణహుతి శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం వేదశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ చేశారు,శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలకు 5 దినములు జరిగిన అన్నదాన కార్యక్రమంకు దాత భిక్కనూరు వాస్తవ్యులు హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీ పెద్దబచ్చుగారి రామ్ రెడ్డి గారి ద్వారా నిర్వహించారు. బుధవారంతో ఉత్సవాలు పరి సమాప్తం,ఈ కార్యక్రమంలో ఆలయప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరిశర్మ, కొడకండ్ల సిద్ధగిరిశర్మ, న్యాలకంటి రాజేశ్వరశర్మ, ఆలయం ఈవో శ్రీధర్,ఆలయ పున;నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, శ్రీ సిద్ధగిరి సదాశివ మహంత్,మాజీ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య శిబిరంను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 11)



99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం దమ్మపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. ఈ శిబిరం ద్వారా గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆప్తల్మాలజీ, ఆర్థోపెడిక్స్, డెంటల్, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులచే ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు నిర్వహించి మందులు అందించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఉదయం 10 గంటలకు వైద్య శిబిరం ప్రారంభించే సమయాన్నికి నిపుణులైన వైద్యులు జిల్లా కేంద్రం నుండి రాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన ప్రజలను కొంచెం సమయం పడుతుంది అని తెలియజేసి, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మందలపల్లి పంచాయతీ కార్యదర్శికి తెలియజేశారు. ఆసుపత్రి లోపల పరిశీలించి పనికి రానివి ఏమి ఉన్న బయట ఉంచి ఆసుపత్రిని సురక్షితంగా మరియు పరిశు భ్రంగా ఉంచి, వైద్య సేవలను మెరుగుపరచాలని, సమస్యలను ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని సివిల్ అసిస్టెంట్ సర్జన్ చావా మణిదీప్ కి సూచించారు. తదనంతరం నిపుణులైన వైద్యులు వందల సంఖ్యలో వైద్య శిబిరంలో పాల్గొనడానికి వచ్చిన ప్రజలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయి కిషోర్ రెడ్డి, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, గుజ్జుల శ్రీనివాస్, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, పంచాయతీ కార్యదర్శులు బండి అనంత్ కుమార్, గోపి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, గ్రామస్తులు దాసరోజు రామారావు, వేముల శ్రీను, వనమాల శ్రీనివాసరావు, శంకరగిరి అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి ఈ నెల 18 బంద్‌కు సిపిఐ పూర్తి మద్దతు




కొత్తగూడెం ఆర్‌సి, మార్చి 11 (తెలంగాణ పత్రిక):

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న జరగనున్న రాష్ట్ర బంద్‌కు సిపిఐ కొత్తగూడెం పట్టణ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర చేస్తున్నదని ఆయన విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం ఇవ్వకపోవడం బిజెపి కుట్రలో భాగమని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే జీవోతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడం విచారకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సమావేశం నిర్వహించి రాజ్యాంగ సవరణ చేసి బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలని కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం జరగకపోతే ఈ నెల 18న జేఏసీ నిర్వహించే రాష్ట్ర బంద్‌లో సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్‌కే ఫైవ్, పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, పిడుగు శీను, వన్‌టౌన్ ఏరియా కార్యదర్శి నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లాపూర్ ధర్మరాజు, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి ఎండి యూసుఫ్, సహాయ కార్యదర్శి బోయిన విజయకుమార్, పోలోజు సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు శ్రీకారం

-బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

కామారెడ్డి, మార్చి 11 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )

మహిళల్లో ప్రాణాంతకమైన గర్భాశయ క్యాన్సర్‌ను ఆదిలోనే అరికట్టేందుకు ప్రభుత్వం కీలక అడుగు వేసింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రక్రియ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. మొదటి విడతగా 14 ఏళ్ల నుండి 15 ఏళ్ల బాలికలకు ఈ టీకాలను అందిస్తున్నారు.

**95 శాతం రక్షణ.. భయం వద్దు!**

ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ, హెచ్‌పీవీ వ్యాక్సిన్ ద్వారా గర్భాశయ క్యాన్సర్ రాకుండా 95 శాతం రక్షణ లభిస్తుందని పలు అంతర్జాతీయ అధ్యయనాలు నిరూపించాయని తెలిపారు. ఈ వాక్సిన్ పూర్తిగా సురక్షితం అని తెలిపారు. ఈ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు,



భయాలు పెట్టుకోకుండా తమ పిల్లలకు ఈ టీకా వేయించాలని కోరారు. ఆదివారం నుండి బుధవారం మధ్యాహ్నం వరకు సుమారు 17 మంది బాలికలకు విజయవంతంగా వ్యాక్సినేషన్ పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.

**విస్తరించనున్న వ్యాక్సినేషన్ ప్రక్రియ**

ప్రస్తుతం జిల్లాలో ఈ వ్యాక్సినేషన్ సేవలు కామారెడ్డి మరియు బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయి అని అయితే వచ్చే నెల నుండి ఈ ప్రక్రియను జిల్లాలోని అన్ని మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు విస్తరించనున్నట్లు అధికారులు ప్రకటించారు. తద్వారా గ్రామీణ ప్రాంత బాలికలకు కూడా ఈ సేవలు చేరువ కానున్నాయి అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అధికారులు ఈ కార్యక్రమంలో అఖిల్, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, శ్యామల, ఏఎన్ఎంలు విమల, బాలరాజవ్వ తదితరులు పాల్గొని వ్యాక్సినేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. 14 ఏళ్ల నుండి 15 ఏళ్ల బాలికల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. గర్భాశయ క్యాన్సర్ అనేది రాకముందే నివారించదగ్గ వ్యాధి. టీకా వేయించడం వల్ల భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యల నుండి ఆడపిల్లలకు రక్షణ కల్పించవచ్చు.

# మల్లయ్యకుంట చెరువు సుందరికరణకు గ్రీన్ సిగ్నల్

-బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్ ఫిర్యాదుతో కదిలిన అధికారులు

-చెరువును పరిశీలించిన ఇరిగేషన్ ఏఈ, త్వరలో పనుల ప్రారంభం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చి 11, (తెలంగాణ పత్రిక)

మదీనాగూడ డివిజన్ హుడా కాలనీ, ఆర్టీసీ కాలనీ ప్రాంత ప్రజలకు కీలకమైన మల్లయ్యకుంట చెరువు సుందరికరణకు మార్గం సుగమమైంది. చెరువు అభివృద్ధి విషయంలో చాలా కాలంగా కొనసాగుతున్న నిర్లక్ష్యంపై బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్, స్పందించి జిహెచ్ఎంసి సర్కిల్ 48, డిప్యూటీ కమిషనర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అధికారులు వెంటనే చర్యలు ప్రారంభించారు. నేడు ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) మల్లయ్యకుంట చెరువును ప్రత్యక్షంగా సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. చెరువు ప్రస్తుత పరిస్థితి, పరిసర



ప్రాంతాల సమస్యలను పరిశీలించి సుందరికరణ పనులను తక్షణమే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువు శుభ్రపరిచే పనులు, పూడికతీత, పరిసర ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు ఉపయోగపడే విధంగా చెరువును సుందరీకరించే పనులు చేపట్టాలని స్థానికులు కోరారు. అధికారులు కూడా త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రాజు, రమణయ్య,



నాగేష్, దేవేందర్ రావు, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు చెరువు వద్దకు చేరుకుని అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు అభివృద్ధి జరిగితే హుడా కాలనీ, ఆర్టీసీ కాలనీ ప్రాంతాల్లో భూగర్భ జలాల నిల్వ పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని వారు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా చెరువును అభివృద్ధి చేసి ప్రాంతానికి అందమైన వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు..

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరాల నివారణపై అవగాహన సదస్సు

-అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై ఆర్థికంగా నష్ట పోవద్దు.

-జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

కోదాడ, మార్చి11(తెలంగాణ పత్రిక):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యత, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణ పై బుధవారం సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మునగాల మండల పరిది ఆకుపాముల గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పాల్గొని నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరాల్లో చుక్కోవద్దని హెచ్చరించారు, డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి ఈ ప్రాంతంలో చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని





తెలిపారు, ఇలాంటి డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రాలదోలాల్సిన, తొలగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తప్పులు చేసే వారిని సంస్కరించి నేరరాహిత సమాజాన్ని నిర్మూలించాలని అన్నారు. దీని కోసం పోలీసులతో భాగస్వామ్యమై డ్రగ్స్, గంజాయి కి సంభందించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు. చాలా మంది యువత చెడు అలవాట్లకు గురవుతున్నారు, పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలి, తప్పుడు మార్గంలో వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు మందలించాలి అన్నారు. ప్రేమ ఆకర్షణలకు లోనై పిల్లలు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు .అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టాత్మకంగా అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. ఆకుపాముల గ్రామ సమీపంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గుర్తు చేశారు. గ్రామ ప్రజలు రహదారి వినియోగంలో జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. మహిళలను గౌరవించే, పూజించే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు, మహిళలను గౌరవించాలి అని కోరారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. షి టీమ్స్, పోలీస్ భరోసా టీం పని చేస్తున్నాయి అన్నారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్... సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ శివ శంకర్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎస్సైలు రవీందర్, ఏడుకొండలు, కోదాడ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ రామాచారి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, గ్రామ పౌరులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంతో కష్టపడితేనే లక్ష్యసాధన

కోదాడ, మార్చి 11(తెలంగాణ పత్రిక):

గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల బాలాజీ నగర్ ,కోదాడ 10,వ తరగతి బాలికలకు ఏర్పాటుచేసిన మోటివేషనల్ కార్యక్రమం పరీక్షల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అంశముపై సీనియర్ ఉపాధ్యాయుడు మోటివేషనల్ స్పీకర్ బడుగుల సైదులు పాల్గొని మాట్లాడినారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా పదవ తరగతి పరీక్షలో విరామంతో నిర్వహించబడుతున్న విధానాన్ని సద్వినియోగం చేసుకొని సత్ఫలితాలు సాధించాలన్నారు. నిర్లక్ష్యం, వాయిదా వేసే ధోరణితో పరీక్షలలో నష్టపోతామని తెలిపారు. ఒత్తిడిని తగ్గించుకొని ప్రశాంతంగా పరీక్షలు రాసి సత్ఫలితాలు సాధించాలి, సమయ ప్రణాళికను పాటించటంతో పాటు పౌష్టికాహారం సరిపడా నిద్ర ఉండాలని తెలిపారు. పరీక్షల సమయంలో తోటి విద్యార్థులు ఉపాధ్యాయులతో సానుకూల దృక్పథంతో మెలగాలి. పరీక్షల సమయంలో పరీక్ష సామాగ్రి కిట్, పరీక్ష హాలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాంఘిక శాస్త్రం పరీక్ష రాసే పద్ధతిలో టిప్స్,మోడల్ పరీక్ష పేపర్ ను వివరించినారు. లక్ష్యసాధన కోసం ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులను సంతోష పెట్టాలని తెలిపారు. పదవ తరగతి తర్వాత ఉన్నత విద్యలో తమ అభిరుచి మేరకు లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని సాధించాలి అన్నారు. బాలిక విద్యతోనే భవిష్యత్తు మహిళా సాధికార సాధ్యమని, కెరీర్, క్యారెక్టర్ పై దృష్టి పెట్టాలని, సామాజిక బాధ్యతతో భవిష్యత్తు జీవన కొనసాగించాలని, అన్ని రంగాలలో అమ్మాయిలు ముందంజ వేయటానికి ప్రయత్నించాలని తెలిపినారు.



పాఠశాల విద్య, పదవ తరగతి దశ, పరీక్షలు, స్నేహం, చదువు, ప్రవర్తన, బాధ్యతలు అంశాల పట్ల మోటివేషనల్ స్పీచ్ తీరు, వివరణ పద్ధతులు విద్యార్థులను ఉపాధ్యాయులను ఆకట్టుకున్నది. అనంతరం మోటివేషనల్ స్పీకర్ బడుగుల సైదులు ను పుష్పగుచ్చం శాలువా మెమొంటోతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె .నాగజ్యోతి, ఉపాధ్యాయనీలు స్వాతి, సుజాత విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నర్సంపేట అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

-వార్డు కౌన్సిలర్లతో కలిసి పలు వార్డులో పర్యటించిన
-చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్
నర్సంపేట మార్చి 11 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డు 13వ వార్డుల్లో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్లు ఇస్లావత్ రామ-గోపి, భూక్య మాత్రు నాయక్ తో కలిసి నేడు పర్యటించిన నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ , వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా.. అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నేడు బుధవారం నాడు ఉదయం 12 ,, 13వ వార్డుల్లో అధికారులతో కలిసి పర్యటించడం జరిగిందన్నారు, నర్సంపేటను అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు, ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు, ఉదయం వార్డులో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి ప్రతి సమస్యను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో



వార్డులను సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు, అదే విధంగా స్థానిక కౌన్సిలర్లు ఇస్లావత్ రామ-గోపి, భూక్య మాత్రు నాయక్ తో వార్డులో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరిస్తామన్నారు అదే విధంగా అవసరమైన సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెడతామని వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు, అధికారులు సిబ్బంది వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న వెంటనే స్పందించి తమ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించడం



జరిగింది, వార్డుల్లో పర్యటిస్తున్న నేపథ్యంలో చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను సన్మానించిన వార్డుల ప్రజలు.. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలరు పున్నం నరసింహారెడ్డి, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీను, వార్డు ఆఫీసర్ అశోక్, హర్షవర్ధన్, యాకూబ్, రహీం పాషా, సీనియర్ నాయకుడు మిడిమాలపు దామోదర్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం సంతోష్, గుళ్ళ ప్రదీప్, ఆకుల నాగరాజు, భూస నర్సయ్య, జెల్ల రాజు, పొన్నం కృష్ణమూర్తి, గుగులోతు నాగరాజు, గుగులోతు యాకూబ్, పుల్యా , మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

-రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద
మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 11,(తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల పాత మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి హాజరై మార్కెట్ కమిటీ చైర్మన్ గా మహేష్ ప్రసాద్ తివారి, వైస్ చైర్ పర్సన్ పాపిరెడ్డి, కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా 2 లక్షల రూపాయల వరకు రుణం గల రాష్ట్రంలోని రైతుల ఖాతాలలో 23 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకంలో భాగంగా 9 వేల కోట్ల రూపాయలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో రైతుల వద్ద నుండి అధిక మొత్తంలో పంట ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలుచేసి అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో బస్ డిపో ఏర్పాటులో భాగంగా భూ వివాదాన్ని త్వరగా పరిష్కరించి డిపో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, చెన్నూర్ నుండి హైదరాబాద్ కు ప్రస్తుతం నడిపిస్తున్న బస్సులకు అదనంగా మరొక బస్సు ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో నీటి పారుదల ప్రాజెక్టు ఏర్పాటు, ప్రజలందరికీ నిరంతరం త్రాగునీటి సరఫరా చేసే విధంగా చేపడుతున్న చర్యలలో భాగంగా అమృత్ పథకం అమలు చేస్తూ నీటి ట్యాంకులు, పైప్ లైన్ ల



పనులు కొనసాగుతున్నాయని, తద్వారా ఇంటింటికి నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వచ్చే వేసవిలో నీటి సమస్య లేకుండా 45 కోట్ల రూపాయల ప్రతిపాదనలతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ట్యాంక్ బండ్ వరకు రహదారి విస్తరణ పనులు త్వరలోనే చేపడతామని, ఈ క్రమంలో వ్యాపారస్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో నగర అభివృద్ధి నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడతామని, చెన్నూర్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ ప్రతినిధులు రైతు సమస్యలపై నిరంతరం పర్యవేక్షిస్తూ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన పంట మెలకువలు, పంట మార్పిడి విధానం, వాణిజ్య పంటల సాగు, పంట ఉత్పత్తుల విక్రయం ఇతర అంశాలలో రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....**

నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సభ్యులు ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సంక్షేమం దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక



కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం, పత్తి ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ నిర్ణీత మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు చెన్నూర్ పట్టణంలోని ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల నేపథ్యంలో జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరీక్ష పాడ్, పెన్నులను పంపిణీ చేసి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి భోజనశాల, పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 9వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్స్, రెస్టారెంట్లలు నాణ్యతను పాటించాలి

-మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం
చందూర్ తెలంగాణ పత్రిక మార్చి 10

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక 99 కార్యక్రమములో భాగంగా మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం గారి ఆదేశముల మేరకు ఈ రోజు మంగళవారం చందూరు మున్సిపాలిటీ పరిధిలో గల హోటల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్స్, బేకరి షాపులపై తనిఖి నిర్వహించడం జరిగింది. ఇట్టి తనిఖిలో నాణ్యత పాటించకుండా మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లతో షాపుల యాజమానులు వ్యాపారం నిర్వహించడం జరుగుతుంది. కావున తనిఖిలో నాణ్యత పాటించని మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల ను వినియోగిస్తున్న హోటల్స్, రెస్టారెంట్లు,




టిఫిన్ సెంటర్స్, బేకరిల షాపుల యాజమనుదారులకు రూ. 7,500/- లు జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మల్లేశం మాట్లాడుతూ హోటల్స్, రెస్టారెంట్లలో నాణ్యతను పాటించాలని, ఏ రోజుకు ఆ రోజు వంటలు చేయాలని, ఫ్రిజ్జుల్లో నిలువ ఉంచిన చికెన్, మటన్ మరియు వండిన కూరలను వాడరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇకనుండి మున్సిపాలిటీ లో ఉన్న అన్ని రెస్టారెంట్లు, హోటల్స్, టిఫిన్ సెంటర్లు, బేకరీలకు తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలిపారు. ఇట్టి తనిఖిలో వార్డ్ అధికారులు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎమ్. అరవింద్ రెడ్డి మరియు బిల్ కల్లెక్టర్స్ జి. మహేష్, జి. రమేష్, పి. మంజుల పాల్గొనడం జరిగింది.

# చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 11, తెలంగాణ పత్రిక

చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడమే తమ ఏకైక లక్ష్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బోయినిపల్లి మండల కేంద్రంలో స్వశక్తి మహిళా సంఘాల నూతన భవనాల నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి అభివృద్ధికి ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం

-పశువులకు గాలికుంటు టీకాలు తేదీ;10;03;2026 నుండి తేదీ; 09;04;2026 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తారు.
భిక్కనూరు మార్చి 11 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండల కేంద్రంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి హాజరై పశువులకు పలువ్యాధి నివారణ టీకాలు వేశారు,ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధులు సోకకుండా వ్యాధుల పట్ల పెంపకం దారులు అప్రమత్తమై ఉండాలని సూచించారు, ఈ క్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,భిక్కనూరు పశు వైద్యాధికారి దేవేందర్ మాట్లాడుతూ పశువులకు గాలికుంటు సోకినట్లయితే పశువులు పాల దిగుబడి తగ్గుతూ మేతమేయడానికి ఇబ్బందిగా ఉంటుందని నేటి నుండి మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్ కు తేదీ తెలియజేసి టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు, ఈ సదవకాశాన్ని పాడి రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు,ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, రైతులు పాల్గొన్నారు.

# బూరుగుపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 11, తెలంగాణ పత్రిక

చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి అధికారికంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అనంతరం,బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన దివ్యాంగుడు పెంజర్ల దేవరాజుకు ప్రభుత్వం తరఫున మంజూరైన స్కూటీని (త్రిచక్ర వాహనం) ఎమ్మెల్యే అందజేశారు. లబ్ధిదారుడికి వాహన తాళాలను అందించి, ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**-కొత్తగూడ మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల పరిధిలోని పోలారం కస్తూర్బా గాంధీ పాఠశాలను, మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. అదేవిధంగా కిచెన్, పరిసరాలను ఆయన పరిశీలించారు.విద్యార్థినులను పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా పాఠశాల ప్రత్యేక అధికారి, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన బుచ్చ నాయక్



వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 11(తెలంగాణ పత్రిక): వెల్దుర్తి మండల నూతన విద్యాధికారిగా బుచ్చ నాయక్ పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం వెల్దుర్తి ఎంఈఓగా ఉన్న సీతారాం అనారోగ్యంతో సెలవు పై వెళ్లడంతో, అతని స్థానంలో ప్రస్తుతం శివంపేట్ ఎంఈఓ గా విధులు నిర్వహిస్తున్న బుచ్చా నాయక్ కు వెల్దుర్తి ఎంఈఓ గా అదనపు బాధ్యతలు తీసుకోవడంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఉపాధ్యాయులు బుచ్చ నాయకును ఘనంగా సన్మానించారు.

# ప్రాథమికోన్నత పాఠశాల రామతీర్థం లో ఘనంగా స్వయంపాలన

**-విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**



పాపన్నపేట ప్రతినిధి మార్చి 11:(తెలంగాణ పత్రిక) పాపన్నపేట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల రామతీర్థం లో బుధవారం నాడు స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడు మరియు ఆరవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. కలెక్టర్ గా కార్తీక్, డీఈఓ గా వర్షిత్, ఎంఈఓ గా అఖిల, ప్రధానోపాధ్యాయురాలుగా దుర్గమణి, ఉపాధ్యాయులుగా అక్షయ, పోచమని, కీర్తన, ప్రవీణ్, రాంచరణ్, శైలజ, నవనీత, కృష్ణసాయి, పి ఇ టి గా చరణ్, మరియు అటెండర్ గా హరీష్ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యెల్లం, ఉపాధ్యాయులు స్వప్న, దివ్య సంగీత, నాగరాజ్ పర్యవేక్షించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సాయిరెడ్డి,చైర్మన్ గోపికమ్మ లు హాజరైనారు. స్కావెంజర్ స్వరూప, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి....

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)11/03/26





ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ప్రతి రోజు సమయానికి ఆసుపత్రికి హాజరవుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, ల్యాబ్ రిపోర్టులు, సర్జరీలు వంటివి వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులతో పాటు నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది వంద శాతం హాజరు ఉండాలన్నారు. ప్రతి రోజు హాజరు వివరాలు తప్పనిసరిగా బయోమెట్రిక్ వ్యవస్థ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. బయోమెట్రిక్ లో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటే రెండు రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు కూడా తమ హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలన్నారు. కొన్ని వార్డులలో ఫ్యాన్లు పనిచేయడం లేదని గమనించి, వాటిని వెంటనే సరి చేయించి అన్ని ఫ్యాన్లు పని చేసేలా మరమ్మత్తులు చేయాలన్నారు. ఆసుపత్రిలో ఎక్కడా పేషెంట్లు నిలబడకుండ, వారికి సౌకర్యంగా, వేగంగా వైద్య సేవలు అందేలా టోకెన్ సిస్టమ్ అమలు చేయాలన్నారు. ఆసుపత్రి టాయిలెట్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి శుభ్రం చేసి చార్ట్ లో రాయాలని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా, పిచ్చి మొక్కలు లేకుండా ఉంచాలని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. వేసవి నేపథ్యం లో రోగులకు త్రాగునీరు సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలో పలుచోట్ల ఫ్లోర్, పై కప్పు సంబంధించి ఉన్న లోపాలను సరిచేసేందుకు టీఎస్ఎంఐడీసీ సిబ్బంది రిపేర్ల వివరాలతో నివేదిక అందించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో భోజనం అందిస్తున్న సిబ్బందితో మాట్లాడి పౌష్టికాహారం అందించాలన్నారు. ల్యాబ్, రేడియాలజీ మరియు డయాగ్నోస్టిక్ సెంటర్స్‌ను పరిశీలించి, ల్యాబ్ రిపోర్టులు, ఎమర్జెన్సీ టెస్టులు త్వరగా పూర్తి చేసి రోగులకు అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, కలెక్టర్ వెంటనే స్పందించి రోగులకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ఎంఓ హేమలత, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.....

# సాధించుకున్న హక్కులను నిలబెట్టుకుందాం లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**-మార్చి 16న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నను జయప్రదం చేయాలి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ పిలుపు**

కొత్తగూడెం ఆర్‌సి, మార్చి 11 (తెలంగాణ పత్రిక):




సాధించుకున్న కార్మిక హక్కులను నిలబెట్టుకోవడంతో పాటు వాటి అమలుకు పోరాడాలని ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ పిలుపునిచ్చారు. ఈ నెల 16న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నను కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐ కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి ఉరి తాళ్లుగా మారనున్నాయని అన్నారు. అందువల్ల ఈ నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఐఎఫ్‌టీయూ డిమాండ్ చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా లేబర్ కోడ్స్ అమలు చేయొద్దని అసెంబ్లీ ద్వారా తీర్మానం చేసి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేబర్ కోడ్స్‌లో కార్మికుల వేతనాలు, పని పరిస్థితులు, జీవన ప్రమాణాలు మెరుగుపరిచే అంశాలు కనిపించవని, కార్మికులు మరియు కార్మిక సంఘాల నిర్వచనాలను పూర్తిగా మార్చేశారని తెలిపారు. వేతనాల విషయంలో యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో పాటు వివాదాలపై తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిదే అని పేర్కొనడం కార్మికులకు అన్యాయం అని అన్నారు. కార్మిక చట్టాల భౌతిక ఉనికిని ధ్వంసం చేసే ఈ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం సమరశీల పోరాటాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని, ఈ నెల 16న జరిగే మహాధర్నలో కార్మికులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న, జిల్లా అధ్యక్షుడు ఈ నరేష్, జిల్లా కార్యదర్శి బి అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు చిలుక శంకర్, నాయకులు ఎస్ ప్రసాద్, బొట్టు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను అవమానించిన టిడిపి ఎంపీలపై నిరసన..

**-కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మల దహనం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 11, తెలంగాణ పత్రిక



పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన చారిత్రాత్మక రోజును “బ్లాక్ డే”గా పేర్కొంటూ టిడిపి ఎంపీలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని చేనేత చౌక్ వద్ద టిడిపి ఎంపీల దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, మహానాయకుడు కేసీఆర్ నాయకత్వంలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది యువత ఆత్మత్యాగాలు, ప్రజల అఖండ పోరాట ఫలితంగానే పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం కోట్లాది ప్రజల చిరకాల స్వప్నం సాకారమైన చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు.అలాంటి తెలంగాణ రాష్ట్రాన్ని అవమానించే విధంగా టిడిపి ఎంపీలు పార్లమెంట్ వేదికగా విషం కక్కడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని అన్నారు. తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా మాట్లాడటం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. అదే సమయంలో అక్కడ ఉన్న కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు కూడా ఈ వ్యాఖ్యలను అడ్డుకోకపోవడం అత్యంత దురదృష్టకరం,సిగ్గుచేటు అని మండిపడ్డారు. అదే బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్‌లో ఉన్నట్లయితే తెలంగాణ గౌరవాన్ని కించపరిచేలా ఒక్క మాట కూడా మాట్లాడే ధైర్యం ఎవరికి ఉండేది కాదని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.టిడిపి పార్టీ మొదటి నుంచి తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా వ్యవహరించిందని ప్రజలందరికీ తెలుసని, అందుకే తెలంగాణ ప్రజలు ఆ పార్టీకి ఇప్పటికే రాజకీయంగా గట్టి బుద్ధి చెప్పారని అన్నారు.ఇకపై తెలంగాణ రాష్ట్రంపై అవమానకరంగా మాట్లాడితే తెలంగాణ ప్రజలు సహించబోరని హెచ్చరించారు. తెలంగాణ గౌరవాన్ని కించపరిచే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, తెలంగాణ నేలపై అడుగు పెట్టే ముందు ఆలోచించుకోవాలని టిడిపి నాయకులకు రవి గౌడ్ హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్ ఎస్.కె అప్రోచ్ వడ్లూరి వేణు ఎండి అజ్జు విష్ణు రాము నవీన్ శ్రీనివాస్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 16,800 బస్తాల యూరియా సరఫరా చేశామని

**-రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేదని రైతులు ఆన్లైన్ బుకింగ్ ద్వారానే యూరియా తీసుకోవాలని**

**-పలు ఎరువుల షాపులలో ఆకస్మితిక తనిఖీలు నిర్వహించారు**

**-తాసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి ఝాన్సీ**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 11 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి ఉమ్మడి మండలంలో రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ తెలిపారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని పలు ఎరువుల షాపులను ఆమె వెల్దుర్తి తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల షాపులలో నిలువలు, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఉమ్మడి మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 16 వేల 800 బస్తాల యూరియా సరఫరా చేశామని పేర్కొన్నారు. రైతులు ఆన్లైన్ బుకింగ్ ద్వారానే యూరియా తీసుకుంటున్నారని, రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా విక్రయం జరుగుతుందని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అధిక ధరలకు యూరియా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని వెల్దుర్తి వ్యవసాయ అధికారి ఝాన్సీ తెలిపారు.

# జనగణన పకడ్బందీగా పూర్తి చేయాలి





-ప్రతి ప్రభుత్వ పథకానికి ఈ గణన కీలకంc
-రెండు దశల్లో జనగణనc
-కలెక్టర్ గరిమ అగ్రవాల్c

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 11, తెలంగాణ పత్రిక

జనగణన - 2027 ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 పై సెన్సెస్ ఫర్ వెల్ఫేర్ పేరిట ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జీ ఆఫీసర్లుకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు. సెన్సెస్ చట్టం 1948 రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వం జన గణన చేపడుతుందని తెలిపారు. చార్జ్ ఆఫీసర్లుగా మున్సిపాలిటీలో కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లుగా ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉంటారని వెల్లడించారు. ఎన్యూమరేషన్ బ్లాక్ లో దాదాపు 700 నుంచి 800 మంది ప్రజలు ఉంటారని తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్ వైజర్లుగా ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. ఐదుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ఉంటారని తెలిపారు. ప్రతి మండలానికి ఒక టెక్నికల్ సహాయకులు ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొట్ట మొదటి స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) అని వివరించారు. ఈ విధానంలో ప్రజలే తమ వివరాలు పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు.జిల్లా ప్రధాన గణన అధికారిగా కలెక్టర్, జిల్లా అదనపు గణన అధికారిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గణన అధికారిగా శ్రీనివాసాచారి ఉంటారని తెలిపారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు.రాజ్యాంగం ప్రకారం జనగణన అనేది చాలా కీలకమైన అంశమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. దీంతో ప్రతి ప్రభుత్వ పనికి సంబంధించి ఈ వివరాలు కీలకమని స్పష్టం చేశారు.జనగణనలో పాల్గొని అధికారులు బాధ్యతాయుతంగా తమ కేటాయించిన విధులను నిర్వర్తించాలని, వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. రోజువారి ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు.డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, సుమిత్ర హాజరై శిక్షణ ఇచ్చారు.శిక్షణలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఉద్దిన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులతో పోలీస్ దర్బార్

-పోలీస్ సిబ్బంది సంక్షేమమే ప్రాధాన్యం
- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్....

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)11/03/26



బుధవారం జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్లో ఆర్మ్డ్ రిజర్వ్ (ఎ ఆ ర్) పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తమ సేవలకు సంబంధించిన సమస్యలు, వీక్లీ ఆఫ్, పెండింగ్ బిల్లులు తదితర అంశాలపై సూచనలు, సమస్యలను ఎస్పీ గారికి వివరించారు. రోజువారీ విధి నిర్వహణకు సంబంధించిన అంశాలను ఎస్పీ స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, పండుగలు మరియు ఎన్నికల సమయంలో వీరి సేవలు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, రోజువారీ వ్యాయామం చేయాలని సూచించారు. ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని, తమ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులను బాగా చూసుకోవాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, విధి పట్ల నిబద్ధత ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ పోలీస్ దర్బార్ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కే. శంకర్, ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ టి. నరేందర్ రావు, ఆర్ఐలు నరేష్, వెంకట్, హారీఫ్, ఆర్ఎస్ఐలు చంద్రకాంత్, బాలచంద్రుడు తదితర ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.

# తలారి మహేందర్ వర్ధంతి సందర్భంగా రగ్గుల పంపిణీ

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 11:(తెలంగాణ పత్రిక)







అందరితో కలిసిమెలిసి ఉంటూ, చిరునవ్వుతో పలకరించే నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన హోంగార్డు తలారి మహేందర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన జ్ఞాపకాలు మాత్రం అందరి వెన్నంటే ఉన్నాయని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు గుర్తు చేసుకున్నారు. మెదక్ లో హోంగార్డ్ ఉద్యోగం చేస్తూ గత ఏడాది (2025) మార్చి 11న గుండెపోటుతో అకాల మరణం చెందిన తలారి మహేందర్ ప్రథమ వర్ధంతిని బుధవారం ఆయన స్వగ్రామం నాగ్సాన్ పల్లిలో ఘనంగా నిర్వహించారు.మహేందర్ జ్ఞాపకార్థం గ్రామంలోని పేదలకు, వృద్ధులకు దుప్పట్లు మరియు రగ్గులను పంపిణీ చేశారు. పోలీసు శాఖలో హోంగార్డుగా పనిచేస్తూ విధి నిర్వహణలో నిబద్ధత చాటుకున్న మహేందర్, గతేడాది ఇదే రోజున అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించారు. ఆయన మరణం చెంది ఏడాది కావస్తున్నా, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గ్రామస్థులు కళ్ళకు కట్టుకున్నట్లు వివరించారు. అందరితో ఆప్యాయంగా ఉండే మహేందర్ అకాల మరణం తమను నేటికీ కలిచివేస్తోందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులు భాగ్యలక్ష్మి, కౌశిక్,స్రుజన్,సిద్దేశ్వర్,రాము టేక్మల్ నాయికోటి భాస్కర్.కృష్ణ.రాజు.సురేష్. వృద్ధులు తదితరులు పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అమ్మవారికి 70000 రూపాయల స్టిల్ రైలింగ్ సమర్పించిన బాకం ఓం ప్రకాష్

-శ్రీ కట్ట మైసమ్మ ఆలయం చుట్టూ స్టిల్ రైలింగ్ పనులు ప్రారంభించిన, మున్సిపల్ చైర్మన్

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 11 ( తెలంగాణ పత్రిక )





పెద్దపల్లి పట్టణానికి చెందిన, బాకం ఓం ప్రకాష్,- సుమలత దంపతులు సుమారు,.;70/-000. వేల రూపాయలతో, పెద్దపల్లి పట్టణంలోని, మినీ ట్యాంక్ బండ్, చివరిలోనున్న, శ్రీ కట్ట మైసమ్మ ఆలయం చుట్టూ, స్టిల్ రైలింగ్ పనులు, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్. నూగిళ్ల మల్లయ్య చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ, శ్రీ కట్ట మైసమ్మ తల్లి శుభాశీస్సులు, బాకం ఓం ప్రకాష్ సుమలత దంపతులకు, ఎల్లవేళలా ఉండాలని, కోరుకుంటూ, ఆలయం చుట్టూ స్టిల్ రైలింగ్ చేయడం శుభదాయకం, అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ, పెద్దపల్లి పట్టణ ప్రజలు, సుఖ సంతోషాలతో ఆనందంతో గడపాలని అమ్మవారిని కోరడమైనదని తెలిపారు ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కౌన్సిలర్లు, దొడ్డుపల్లి జగదీష్, మంతెన నర్సింగ్, కమల్, నల్లల సురేష్, మాజీ కౌన్సిలర్, భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి రామ్మూర్తి, బాకం వర్షిని, ఆలయ కమిటీ నిర్వాహకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్, గండు రంగయ్య, మరియు బొడ్డుపల్లి నవీన్, బొడ్డుపల్లి అశోక్, ముక్కెర రాజేశం, బొడ్డుపల్లి సంపత్, మోహన్, ఎలా పోతారం మొగిలి, మంద భాస్కర్, తిర్రి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి యాదవ్, రాచమల్ల సతీష్, అంజయ్య, నరసయ్య, గుడి కందుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరికలు



చేగుంట మర్చి 11(తెలంగాణ పత్రిక )

కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మెచ్చి మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికైన పెద్ద శివనూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికలో పోటీ చేసిన అభ్యర్థి వడియారం ఏలం,మరియు వార్డు సభ్యులు తలారి శ్రీరాములు,బండారి రాములు,వడియారం దుర్గమ్మ ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,ఎఎంసి డైరెక్టర్ అన్నం ఆంజనేయులు,చేగుంట ఉపసర్పంచ్ రఫీ, గ్రామ నాయకులు ఎర్ర మల్లేశం,ఎర్ర బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్కో శిక్షణకు కొత్తగూడ ఏవో ఉదయ్ ఎంపిక

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, వ్యవసాయ రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఇఫ్కో ఇఫ్కో సంస్థ, బెంగళూరులో ప్రతిష్టాత్మక శిక్షణ. నానో యూరియా, నానో డీఏపీ వినియోగంపై నిర్వహిస్తోంది. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన 6గురు అధికారుల లో మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కి ఆహ్వానం లభించింది. 5 రోజుల పాటు జరిగే ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న నూతన సాంకేతికతను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించి, సాగు ఖర్చు తగ్గించి దిగుబడి పెంచడం. రైతు సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికైన, కొత్తగూడ మండల వ్యవసాయ శాఖ అధికారి ఉదయ్ కి రైతులందరూ అభినందనలు తెలియజేశారు.

# అక్రమ ఇసుక వేలం ద్వారా రూ.4లక్షల 15వేల ఆదాయం

-తహసిల్దార్ సతీష్ కుమార్



పాపన్నపేట, ప్రతినిధి మార్చి11:(తెలంగాణ పత్రిక)

అక్రమ ఇసుక వేలం ద్వారా రూ.4లక్షల 15వేల 935/- ఆదాయం వచ్చినట్లు పాపన్నపేట తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం రోజు మాట్లాడుతూ పాపన్నపేట మండల పరిధిలోని గాజుల గూడెం గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 237ట్రాక్టర్ల ఇసుకను వేలం వేయగా గ్రామానికి చెందిన ప్రతాప్ గౌడ్ అనే వ్యక్తి అత్యధికంగా వేలం పాట పాడి రూ.4లక్షల 15వేల 935/- లకు దక్కించుకున్నట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో పాపన్నపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్తు స్వామీ,గ్రామ ప్రజలు బాలాగౌడ్,గుణిశెట్టి మల్లేశం,పార్థివ రెడ్డి,మంగలి మురళి తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన ఇల్లు

-ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 11:(తెలంగాణ పత్రిక):-



ఈరోజు మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కొండూరు బిక్షం ఇళ్ళు షార్ట్ సర్క్యూట్ వలన కాలిపోవడంతో సంఘటన స్థలాని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారికి ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందేవిధంగా చేయాలని అధికారులకు ఫోన్ చేసి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ రిటైర్డ్ టీచర్లకు న్యాయం చేయాలి

**-పెండింగ్ బెనిఫిట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎమ్మెల్యే కూనంనేని డిమాండ్**

కొత్తగూడెం , మార్చి 11 (తెలంగాణ పత్రిక):

రాష్ట్రంలో ఏళ్ల తరబడి సేవలు అందించి పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్లకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన అంగన్‌వాడీ రిటైర్డ్ టీచర్లు తమ సమస్యలపై ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది అంగన్‌వాడీ టీచర్లు రిటైర్ అయినప్పటికీ ఇప్పటికీ వారికి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగా రిటైర్ అయిన టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాలకు రూ.1 లక్ష చెల్లింపులు వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే సుదీర్ఘకాలం సేవలు అందించిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు గౌరవప్రదమైన నెలవారీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రంలో పేర్కొన్న సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ రిటైర్డ్ టీచర్లు ఐక్యంగా నిలబడి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, ఓరుగంటి యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు కె.రామస్వామి, బికేఎంన్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య, అంగన్‌వాడీ రిటైర్డ్ టీచర్స్ యూనియన్ నాయకురాలు ఏ.యామిని, జి.నాగమణి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లా కలెక్టర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్

**-నూతన కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన రిజ్వాన్ భాషా షేక్ .IAS**



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)11/03/26

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ గారిని నాయుడుఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ తో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ కుమార్ ఐజ మున్సిపాలిటీ కౌన్సిలర్లు , శిక్షావల్లి ఆచారీ, ఫర్వీన్ తబస్సుమ్ మహబూబ్ పాషా, సంతోషమ్మ మైనర్ బాబు, జెమిని మద్దిలేటి, యుగంధర్, రాధా చిన్నికృష్ణ, సులోచనమ్మ, సర్పంచులు , రాజ్ కుమార్ మధు నాయుడు జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఇసాక్, జిల్లా ఓబీసీ సెల్ నాయకులు నల్లారెడ్డి, మాజీ జడ్పిటిసి మద్దిలేటి మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకపురం రాముడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగశిరోమణి మండల అధ్యక్షులు ఉండవల్లి గోపాల్ కలవడం జరిగింది....

## చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి) మార్చ్ 11,

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బుచినెల్లి గ్రామ శివారులో గల వ్యవసాయ పొలంలో ఒక గుర్తుతెలియని పురుషుడి మృతదేహం కుళ్ళిన స్థితిలో లభ్యమైంది.బుచినెల్లి గ్రామానికి చెందిన మాణిక్ అనే రైతుకు సంబంధించి ఎన్.హెచ్ (చీఎ 65) రోడ్డు పక్కన ఉన్న చెరకు తోటలో మృతదేహం కనిపించింది. గత 15 రోజుల నుండి శవం పడి ఉన్నటు పోలీసులు తెలిపారు. ఈరోజు ఉదయం సుమారు 10:00 గంటల సమయంలో మాణిక్ పొలానికి వెళ్లారు. తోట మధ్యలో గుర్తుతెలియని మనిషి శవం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉండటాన్ని గమనించిన ఆయన వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.రైతు మాణిక్ అందించిన సమాచారం మేరకు సంబందించిన పోలీస్ స్టేషన్ కి ఫోన్ చేసి తెలియజేసారు.మృతుడి వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు ఉన్నట్టు గుర్తించారు.మృతుదేహం ఉన్న స్థితిని బట్టి సుమారు 10 రోజుల క్రితమే చనిపోయి ఉండవచ్చునని అంచనా,రైతు మాణిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టం అనిచిరాగ్‌పల్లి ఎస్.ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు.

# 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి







**-ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలి**
**-ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి**
**-ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా బాధ్యతతో పని చేయాలి**
**-ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 11 ( తెలంగాణ పత్రిక )

99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని మనమంతా విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రంగాపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, 99 రోజుల కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతుందని, సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ స్థానికంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పరిశుభ్రత గురించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాజకీయ జీవితాన్ని తాను స్థానిక సంస్థ నాయకునిగా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. రాబోయే వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణలో వివిధ శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో భాగంగా సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ప్రజా ప్రతినిధులకు సూచించారు.గత పాలకులు వైఫల్యం చెందిన కారణంగా అనేక ఆశలతో ప్రజలు మనకు అవకాశం ఇచ్చారని, గత రెండు సంవత్సరాల వ్యవధిలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,నూతన రేషన్ కార్డులు జారీ , సన్న బియ్యం సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశామన్నారు. రాబోయే బడ్జెట్లో పంచాయతీ, మున్సిపాలిటీలకు, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ రంగానికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి ఎప్పుడు తీసుకుని వెళ్లిన వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు.ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా బాధ్యతతో తమ విధులు నిర్వహించాలన్నారు. 2027 లో రానున్న గోదావరి పుష్కరాలకు కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు, దేవాలయాల అభివృద్ధికి నిధులు కూడా ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి తెలిపారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ**

సర్పంచ్, మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గురించి అవసరమైన అవగాహన అందించేందుకు ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, లబ్దిదారుల ఎంపిక, ప్రభుత్వ పని తీరు లో వచ్చిన మార్పుల గురించి తెలుసుకోవాలని అన్నారు.ప్రతి శాఖ సంబంధించి పని తీరు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో తెలుస్తుందని, ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.

**రామగుండం ఎమ్మెల్యేమక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ,**

రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన గత 2 సంవత్సరాల కాలంలో గత పాలకులు ఖజానా ఖాళీ చేసినప్పటికీ ప్రభుత్వ సిబ్బందిని ఎక్కడ ఇబ్బంది పెట్టకుండా ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు అమలు చేస్తూ అద్భుతమైన పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు గత పాలకులు అనేక వంకలు పెట్టి కోతలు విధించే వారని ఎమ్మెల్యే విమర్శించారు. రైతు పక్షపాతిగా ప్రస్తుత ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భీమా, రైతు భరోసా , సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలు అమలు చేస్తూ ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి పథకాల వల్ల పేదలు నెలకు వేల రూపాయలు ఆదా చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందని, ఎక్కడా కక్షా పూరితంగా వ్యవహరించడం లేదని, అందరిని కలుపుకొని ముందుకు పోవాలని అన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ప్రజలకు అధికంగా పనికి వచ్చే పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులతో పాటు పారిశుద్ధ్య నిర్వహణ, చెట్ల పెంపకం పై కూడా స్థానిక ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు, సర్పంచులు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలలు ఆర్థిక అంశాల పై పట్టు సాధించాలి





**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 మార్చి

మహిళలకు ఆర్థిక అంశాల పై పట్టు రావడం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ , ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన ద్వారా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించి స్వయం సమృద్ధిని సాధించవచ్చని తెలిపారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, రుణ సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా బలపర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఆర్థిక స్వతంత్రం సాధించాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్ ఏం ఎల్ ఏ సునీత లక్ష్మారెడ్డిమాట్లాడుతూ..మహిళకు,పురుషులకు గతంలో చాలా వ్యత్యాసాలు ఉండేవని, ఓటు హక్కు కూడా లేదని, వీటిపై చాలామంది మహిళల పోరాటం వల్ల మహిళలకు హక్కులు కల్పించబడ్డాన్నారు. గతంలో మహిళా కమిషనర్ గా ఉండి పురుషులకు మహిళల హక్కుపై అవగాహన కల్పించినట్లు గుర్తు చేశారు. మహిళలు బలహీనులు కాదు ,బలవంతులన్నారు. మహిళలు అవకాశాలను అందింపుచ్చుకోవాలన్నారు. మహిళలకు నమ్మకం, ఆత్మవిశ్వాసం ముఖ్యమన్నారు. మహిళలకు మహిళాచట్టాల పై అవగాహన కల్గి ఉండాలన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..మహిళల సాధికారత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం మహిళలకు శాలువ,మెమెంటో తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మి డి డబ్ల్యు హేమ భార్గవి,జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, షెడ్యూల్ కులాల నిర్వహణ అధికారి, విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్ , కార్యదర్శి రాజ్ కుమార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రజా ప్రతినిధులు మహిళలు మహిళ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వయో వృద్ధులు తమ ఫిర్యాదులను ముందుగా ఆర్‌డీఓ వద్ద నమోదు చేయాలి

**-166 సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం.**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 11 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో సీనియర్ సిటిజన్‌ల నుండి వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షబుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.జిల్లాలోని వయో వృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ ట్రిబ్యునల్‌ల ద్వారా పరిశీలించి పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ఆర్‌డీఓ కార్యాలయంలో 130 కేసులు నమోదు కాగా వాటిలో 121 కేసులు పరిష్కరించగా 9 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మంథని ఆర్‌డీఓ కార్యాలయంలో 28 కేసులు నమోదు కాగా వాటిలో 26 కేసులు పరిష్కరించగా 2 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు, అలాగే అప్పీలేట్ కేసులు 19 నమోదు కాగా అన్ని 19 కేసులు పూర్తిగా పరిష్కరించబడినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 166 కేసులకు పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టం ప్రకారం వృద్ధుల ఫిర్యాదులను ట్రిబ్యునల్‌లో క్షుణ్ణంగా విచారించి, తల్లిదండ్రుల పోషణ బాధ్యత పూర్తిగా వారి పిల్లలదేనని స్పష్టం చేస్తూ అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను పాటించని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొట్టె రాజయ్య, (తండ్రి )రాయమల్లు (96) సం"లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఎవరూ తనను పట్టించుకోవడం లేదని తెలియజేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. రాజయ్య పేరుపై ఉన్న భూమిని వారికే అమ్ముకునే హక్కు ఉందని, ఆ భూమి ద్వారా వచ్చే డబ్బును రాజయ్య పేరుపై బ్యాంకులో జమ చేసి భద్రపరచాలని ఆదేశించారు. అలాగే తల్లిదండ్రుల పోషణ సంరక్షణ పూర్తి బాధ్యత కుమారులదేనని, ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టరీత్యా శిక్షలు తప్పవని కుటుంబ సభ్యులకు హెచ్చరించారు. వయో వృద్ధులు తమ పిల్లలు సరైన విధంగా చూసుకోవడం లేదనే ఫిర్యాదులను ముందుగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) వద్ద నమోదు చేయాలని, అక్కడ సమస్య పరిష్కారం కాని పక్షంలో జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. నేరుగా జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు నమోదు చేయకుండా ఈ విషయాన్ని వయో వృద్ధులు గమనించాలని తెలిపారు.



# కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి హుడి ఆదాయం 21 లక్ష 22 వేల 410

**-సీసీ కెమెరాలు పర్యవేక్షణతో 13 హుండీల లెక్కింపు..**
**-శ్రీరామ నవమి పండుగ వరకు జాతర కొనసాగింపు..ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి**

పరకాల/గీసుకొండ/ మార్చి 11తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా గీసుకొండ మండల లోని కొమ్మల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ప్రసిద్ధి గాంచిన క్షేత్రం ఇక్కడ కొలువైన స్వామి వారు కోరిన కోరికలు తీర్చే భక్త సులభుడిగా స్వయంభు ప్రసిద్ధి చెందారు, కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆదాయం 21 లక్షల 22 వేల 410 రూపాయల ఆదాయం వచ్చింది. గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర హుండీల లెక్కింపు ఎండోమెంట్ డివిజన్ ఇన్స్పెక్టర్ బి అనిల్ కుమార్ , దేవస్థానం ఈ.వో ప్రసాద్,కొమ్మాల జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి,దేవాలయ శాశ్వత ధర్మకర్త శ్రీనివాసచార్యులు, కమిటి సభ్యులు,అర్చకులు రామాచార్యులు ఆధ్వర్యంలో బుధవారం రోజు చేపట్టారు.జనవరి 3 వ తేదీ నుండి జాతర బ్రహ్మోత్సవాల నేపథ్యంలో మార్చి 11 వరకు హుండీలలో భక్తులు వేసిన కానుకలను లెక్కింపు చేశారు. దేవస్థానంలోని 13 హుండీలలో గల కానుకలను 18 బ్యాగులలో ప్యాక్ చేసిన



అనంతరం దేవస్థానం పరిధిలోని కళ్యాణ మండపంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో కానుకలను లెక్కించగా శ్రీ రాజరాజేశ్వరి సేవాసమితి ఆధ్వర్యంలో 120 మంది మహిళా సేవకులు హుండీల లెక్కింపులో పాల్గొన్నారు.అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చిన అభక్తులు ,ప్రత్యేక దర్శనం, కేశవకండనము, జాతరలో అష్టోత్తరము వివిధ టిక్కెట్ల ద్వారా వచ్చిన ఆదాయం లెక్కింపు చేశారు.ఈ సందర్భంగా దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా జనవరి 3 నుండి మార్చి 11 వరకు దేవస్థానం హుండీలలో భక్తులు వేసిన కానుకలను లెక్కించామని అన్నారు.2 నెలల 8 రోజుల పాటు హుండీలల్లో వచ్చిన ఆదాయం రూ.13 లక్షల 39 వేల 701 రూపాయలను,అలాగే శ్రీఘ దర్శనం,ప్రత్యేక దర్శనం, కేశవకండనము, జాతరలో అష్టోత్తరము వివిధ టిక్కెట్ల ద్వారా వచ్చిన ఆదాయం 7 లక్షల 82 వేల 700 రూపాయలు మొత్తం 21 లక్షల 22 వేల 410 రూపాయల ఆదాయం దేవస్థానం బ్యాంకు అకౌంట్లో జమ చేస్తున్నట్లు తెలిపారు.ఉత్సవ కమిటీలో చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయానికి వివిధ రూపాల్లో వచ్చిన ఆదాయాన్ని బ్యాంకు ఖాతా లో జమ చేస్తామని అన్నారు. జాతర బ్రహ్మోత్సవాల నేతంలో చంద్రగ్రహణం ప్రభావంతో మొదటగా భక్తులు తక్కువగా ఉన్నప్పటికీ రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతున్నదని తెలిపారు. ఈ జాతర శ్రీరామనవమి వరకు కొనసాగనున్నట్లు దీనితో దేవస్థానానికి మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉన్నదని చైర్మన్ రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎండోమెంట్ శాఖ ఇన్స్పెక్టర్ డి.అనిల్ కుమార్,ఉత్సవ కమిటి సభ్యులు అజ్మీర సమ్మయ్య, కందారి సంతోష్, హలావత్ వీరన్న, మంద రమేష్, బధావత్ రమేష్, ఊరుగొండ రాజు, లాడే రాజేశ్వర్ రావు, గోనెల మల్లేష్, మండల నరేష్,మార్తాల రాజు, దుకిరే వినయ్, మామూనూరి వనిత, నాగిరెడ్డి నాగన్న,కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన జమున ప్రవీణ్, దేవాలయ ప్రధాన అర్చకులు విష్ణు,జూనియర్ అసిస్టెంట్ కనకయ్య, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని దివ్యాంగులకు ప్రైవేటు సంస్థలలో జీవనోపాధి కల్పించాలి

**-ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు వినతిపత్రం అందజేసిన... సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు**

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 11:(తెలంగాణ పత్రిక):-

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కి మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి మిర్యాలగూడ డివిజన్ పరిధిలో దివ్యాంగులకు ప్రైవేటు సంస్థలలో జీవనోపాధి కల్పించాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో దివ్యాంగులు అందులు శారీరక మరియు బదిరిలు మొదలైన వారు ఉపాధి లేకుండా ఉన్నారని వారికి ప్రభుత్వ సంస్థలలో మూడు శాతం రిజర్వేషన్ కల్పించింది. అర్హత ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలలో ఉద్యోగ నియామకాలు చేసుకుని వారికి జీవనోపాధి కల్పిస్తున్నది. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు సంస్థలు స్థానిక రైస్ మిల్లులు, సిఎంఆర్ మాల్ చెన్నై షాపింగ్ మాల్ జీవి మాల్ డి మార్ట్ రిలయన్స్ మార్ట్ లలిత జ్యువెలరీ మలబార్ గోల్డ్ జ్యువలరీ మొదలైనవి మన మిర్యాలగూడ లో అనేక మాల్స్ ఉన్నాయని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బదిరులకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో



ప్రభుత్వ బది రుల పాఠశాల కలదు అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో. ఏకైక ప్రభుత్వ బదిరుల జూనియర్ కళాశాల కూడా కలదు అందువలన మన మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఎక్కువగా బధిరులు ఉన్నారని వారన్నారు. మన మిర్యాలగూడలో 25 సంవత్సరాలు పైబడిన వారు ఎక్కువగా ఉన్నారని వారు అన్నారు. వీరు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారు. వీరు శారీరకముగా దృఢంగా ఉంటారు పనిలో మంచి క్రమశిక్షణ కలిగి నిబద్ధతు యాజమాన్యం చెప్పిన పని చేసేందుకు వారు సిద్ధంగా ఉన్నారని వారు యాజమాన్యానికి వేలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటారని వారన్నారు. వీరందరికీ సబ్ కలెక్టర్ స్థానిక మన ఎమ్మెల్యే ప్రైవేట్ యాజమాన్యంతో మాట్లాడి వారందరికీ ఉపాధి అవకాశం కల్పించవలసినదిగా మిర్యాలగూడ భారత కమ్యూనిస్టు పార్టీ వారికి సవినయంగా మనవి చేస్తున్నాను సమర్పించిన వారిలో సిపిఐ పార్టీ మండల లు అంజన్న పెల్లి రామలింగం, జిల్లా యాదగిరి, బదిరిల్లు రిటైర్మెంట్ ప్రిన్సిపాల్ సాలె జగన్ జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, ఎస్కే షమీం, పరమేష్, వేణు, అనంతరాజు, ఎంఏ అజిత్, సిహెచ్ సిద్ధార్థ, మహేష్, మధు, శ్రీనివాస్ నాయక్, మౌనిక, కవిత, రాజు, రవి, రంజిత్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా ను పంపిణీ చేసిన హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి

జహీరాబాద్ ప్రతినిధి మార్చి11(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ హుగ్గేల్లి గ్రామంలో బుధవారం మైనార్టీలకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న తోఫా కిట్లను హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి తన చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రెవంత్ రెడ్డి ముస్లిం మైనార్టీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# విషపు పొగలో ఇందిరమ్మ అర్బన్ కాలనీ (నూకపల్లి)

**-డంపింగ్ యార్డ్ వల్ల తీవ్ర ఇబ్బందులు**



జగిత్యాల ప్రతినిధి మార్చి11, (తెలంగాణ పత్రిక):

పట్టణ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం ఇందిరమ్మ అర్బన్ డబుల్ బెడ్రూమ్ కాలనీ (నూకపల్లి) వాసుల పాలిట శాపంగా మారింది. పట్టణంలోని చెత్తను కాలనీ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డులో తరచుగా తగులబెట్టడం వల్ల దట్టమైన విషపూరిత పొగ వ్యాపిస్తోంది. దీంతో కాలనీ ప్రజలు ప్రతిరోజూ కాలుష్యాన్ని పీలుస్తూ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న పొగ కారణంగా ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని వారు అంటున్నారు. ఈ నేపథ్యంలో కాలనీవాసులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసి సమస్యను వివరించారు. డంపింగ్ యార్డు సమస్యను పరిశీలించి కొద్దిరోజుల్లో పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న

**-శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ శివ సామరాజు గురూజీ**




వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 11 తెలంగాణ పత్రిక

కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామానికి చెందిన శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ శివ సాంబరాజు గురూజీ, కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా శివ సాంబరాజు గురూజీ ఆలయ విశిష్టత గురించి ఎంతో పురాతనమైన ఆలయం స్వామివారిని దర్శించుకున్న వారికి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వామి వారిని గోవిందా అని పిలిస్తే పలుకుతాడని కోరిన కోరికలు తీరుస్తాడని కొనియాడారు. ఈ చిత్రంలో రైతులు తమ తొలి పంటను స్వామివారికి నైవేద్యంగా సమర్పించడం ఒక ప్రత్యేక ఆచారం ఇది సంతాన ప్రాప్తి సొంతింటి కలను నెరవేరుస్తుందని భక్తుల నమ్మకం అని అన్నారు. ఇది వరంగల్ నగరానికి సుమారు 22 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని ఈ ఆలయం రెండు వందల సంవత్సరాల కు పైగా అంగరంగ వైభవంగా పూజలు అందుకు ఉంటుందని తెలిపారు.


# నేడు కళాభారతిలో జాతీయస్థాయి పాటల పోటీలు :

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చ్ 11 (తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జాతీయ స్థాయి నాటక పోటీలలో భాగంగా నేడు జాతీయస్థాయి పాటల పోటీలను శైలజ ప్రతాప్ కందుకూరి సుదర్శన్ సత్యనారాయణ కన్వీనర్స్ గా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలంగాణ నాటక సమాజాల అధ్యక్షులు తడకమళ్ల రామచంద్రయ్య, అధ్యక్షులు రామావతారం లక్ష్మీనారాయణ శర్మ,పులి కృష్ణమూర్తి తెలిపారు. ఈ పాటల పోటీలలో విజేతలైన వారికి మొదటి బహుమతి 5000 రెండవ బహుమతి 4000 మూడవ బహుమతి 3000 తో పాటు కన్సోలేషన్ సర్టిఫికెట్ మెమొంటోలు అందజేయడం జరుగుతుందని అన్నారు బుధవారం పాటలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు విద్యావంతుల వేదిక అంబటి నాగయ్య కళాకారులు ఎల్లయ్య సరస్వతి శ్రీనివాస్ సోమేష్ లు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై అవగాహన



ఆత్మకూర్: మార్చి 11, (తెలంగాణ పత్రిక)

ప్రజాపాలన కార్యక్రమం నేపథ్యంలో ఆత్మకూర్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో బుధవారం స్థానిక సీఐ సంతోష్ నేతృత్వంలో మత్తు పదార్థాల వినియోగం నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండ్యాల ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ ,అధికారులు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు, యువతకు సూచించారు. సమాజంలో డ్రగ్స్ వ్యసనం పెరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా అక్రమంగా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు, యువకులు, గ్రామస్థులు పాల్గొని మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, వాటి నుండి దూరంగా ఉండాల్సిన అవసరంపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, ఫారెస్ట్ అధికారి లక్ష్మణాచారి, నార్కోటిక్ డ్రగ్స్ ఎస్ఐ మొగలి, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఎంపిఓ , పోలీస్ సిబ్బంది క్రాంతి, కరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 11:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలంలోని చెరువుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ పదవ వార్డు మెంబర్ చెరుకుపల్లి శివరాణి రాజు ఆధ్వర్యంలో పరీక్ష రాయబోతున్న 10 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి జీవితాన్ని మలుపు తిప్పే పరీక్ష అని శ్రద్ధగా చదువుకొని మంచిగా పరీక్షలు రాయాలని వత్తిడి లేకుండా చదువుకుని ఆహ్లాదకర వాతావరణంలో ఒత్తిడి లేకుండా జీవితంలో ఎదగాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్, ఉపాధ్యాయులు వేణుగోపాలస్వామి, సోమయ్య, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, రాజయ్య, భిక్షం మమత,సలీం పాష, జానీ పాష, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వెంకటస్వామి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



చేగుంట మర్చి 11(తెలంగాణ పత్రిక )

దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సహకారం తో చేగుంట గ్రామానికి 20 లక్షలు వడియారం గ్రామానికి 10 లక్షల రూపాయలు సీసీ రోడ్ల కు నిధులు మంజూరు చేయించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ వడియారం సర్పంచ్ అంకన్నగారి సాయి కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# బొమ్మకల్ గ్రామంలోని పేదల ఇళ్ల స్థలాలను లాక్కోవద్దు

-మాడ్గులపల్లి తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత

మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 11:(తెలంగాణ పత్రిక):-

ప్రభుత్వం కేటాయించిన తమ ఇళ్ల స్థలాలను కాపాడాలని కోరుతూ నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామస్తులు బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం నిరుపేదలైన తమకు నివాసం కోసం పట్టాలు ఇచ్చిందని, ఇప్పుడు ఆ స్థలాలను వి.ఓ కార్యాలయం పేరుతో లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాల కేటాయింపు బొమ్మకల్లు గ్రామానికి చెందిన రేణుక, వెంకన్న సహా మరో 20మంది కి గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాలు మంజూరయ్యాయి. ఆక్రమణ యత్నం నూతనంగా ఎన్నికైన సర్పంచి, ప్రభుత్వం కేటాయించిన ఈ నివాస స్థలాల్లో వి.ఓ ఆఫీస్ భవనాన్ని నిర్మించాలని చూస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. బాధితుల ఆవేదన మేమంతా రెక్కాడితే గానీ డొక్కాడని పేదలము. మాకు ఉన్న ఏకైక ఆధారం ఈ ఇళ్ల పట్టాలే. ఇప్పుడు మా స్థలాలను లాక్కుంటే మేము ఎక్కడికి వెళ్లాలి? అని బాధితులు ప్రశ్నించారు. న్యాయం చేయాలని తమకు కేటాయించిన భూమిని కాపాడి, అక్కడ వి.ఓ ఆఫీస్ నిర్మాణం చేపట్టకుండా ఆపాలని తాసిల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రేణుక, సైదమ్మ, గంగ,



మమత, రామ్ రెడ్డి, లచ్చమ్మ, సైదమ్మ, రమ్య, నరసమ్మ, నాగేశ్వరి, సరిత గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత. ఎస్పై నవీన్ కుమార్

అనంతగిరి, మార్చి 11(తెలంగాణ పత్రిక):

రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ ప్రజా భరోసా ఆధ్వర్యంలో బుధవారం అనంతగిరి మహిళా సమభావన సంఘం కార్యాలయంలో మహిళా భద్రత రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ. మహిళలు బాలల పట్ల చట్టాలు బలోపేతం చేయబడ్డాయని ఎవరైనా వేదింపులకు గురి చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీస్ శాఖ మహిళ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం



ఇచ్చినట్లయితే పోలీసు వారు బాధితుల ఇండ్లకే వచ్చి ఫిర్యాదులు స్వీకరించి ఇంటి వద్ద నుండి కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనాలపై పరిమితికి మించి ఎక్కకూడదు అని డ్రైవర్ పక్కన కూర్చొని ప్రయాణించకూడదు అని మహిళలకు వివరించారు. ఇల్లు చక్కదిద్దినట్లుగానే సమాజాన్ని చక్కదిద్దే బాధ్యత మహిళలపై ఉన్నదని పిల్లలు చెడు దారిన వెళ్లకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు ఇంటి వద్ద నుండి డబ్బు సంపాదించవచ్చని సువర్ణ అవకాశం ఉందని సామాజిక మాధ్యమాల ద్వారా అపరిచితులు ఎవరైనా వ్యక్తిగత సమాచారం అడిగితే సమాచారాన్ని ఇవ్వకూడదు అని కోరారు. అపరిచితులకు మన గుర్తింపు వివరాలు బ్యాంకు వివరాలు ఇచ్చినట్లయితే సైబర్ మోసాలు చేస్తారని ఆర్థిక నష్టం కలిగిస్తారని సూచించారు. కావున మహిళలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 15 న హమాలి మహాగర్జనను జయప్రదం చేయండి

సిరిసిల్ల టౌన్ మార్చ్ 11,(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల మందికి పైగా హమాలి కార్మికులు పని లోడింగ్ అన్ లోడింగ్ శ్రమదోపిడి చేస్తూ గద్వాల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో హమాలీల కీలకపాత్ర పోషిస్తున్నారు మార్కెట్ యార్డులు పెస్టిసైడ్ గోదాములు సిమెంట్ గోదాంలో ధాన్యం సేకరణ కేంద్రాలు వ్యాపార స్థలాలలో కార్మికుల పనిచేస్తున్న అంత శ్రమిస్తున్న అమాలి కార్మికుల జీవితాలలో మెరుగుదల లేకపోవడం అమ్మాయి కార్మికులకు కుటుంబాల చిన్న వయసులోనే తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు అని అన్నారు గత ప్రభుత్వం హమాలీ కార్మిక గురించి పట్టించుకోరు ఆ పాపము పోలేదు అమాలి కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కూడా అమలు కాలేదు అమాలి కార్మికులకు అందే





వేతనాలు మరింతగా పడిపోయే పరిస్థితి ఏర్పడ్డది ఇప్పుడున్న ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ తెలుసుకోవడానికి తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ అనేక రూపాలలో కృషిచేసినది మన యూనియన్ నిర్మాణాన్ని బలోపేతం చేసుకోవడానికి మన సమస్యలను ప్రభుత్వం ప్రజాదృష్టికి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ అమాలి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి మార్చి15 న నిర్వహించబోయే హమాలీ మహా గర్జన ను హనుమకొండ, వరంగల్ పట్టణంలో నిర్వహించబోయే సభను హమాలి కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇందులో పాల్గొన్నవారు తెలంగాణ అమ్మవారి వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ, అన్నాడి వెంకట్ రెడ్డి . పెద్దపల్లి జిల్లా బాధ్యులు జంగా సంపత్ యాదవ్ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి, కామ భూమయ్య . కరీంనగర్ జిల్లా బాధ్యులు, కొమ్ము మధుకర్ సిరిసిల్ల జిల్లా బాధ్యులు, ఎడ్ల విశాల్ సిరిసిల్ల హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు, నగునూరి భాను కులిపురం రమేష్ ఉపాధ్యక్షులు, గడ్డి దేవయ్య కోశాధికారి, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# సంక్షోభం వేళ, గ్యాస్ బుకింగ్ పేరుతో సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండండి: సజ్జనార్

-'ఎక్స్' వేదికగా హెచ్చరించిన హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్

-గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనను సైబర్ కేటుగాళ్లు అనుకూలంగా మార్చుకుంటున్నారన్న సజ్జనార్

-తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామంటూ నకిలీ ప్రకటనలు వస్తున్నాయని హెచ్చరిక

మార్చ్ 11,(తెలంగాణ పత్రిక)

గ్యాస్ బుకింగ్ పేరుతో మోసాలు చేసేవారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఈ కొత్త తరహా మోసాల పట్ల అప్రమత్తం చేశారు. వంట గ్యాస్ సిలిండర్ల కొరత ఉందన్న ఆందోళనను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని, గ్యాస్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో వెతికే అమాయకులే



లక్ష్యంగా కొత్త తరహా మోసాలకు తెరతీశారని తెలిపారు. తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామంటూ, అదనపు సిలిండర్లు ఇస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో నకిలీ ప్రకటనలు ఇస్తూ బురిడీ కొట్టిస్తున్నారని, వాట్సాప్, ఎస్సెమ్మెస్‌ల ద్వారా ఫేక్ వెబ్‌సైట్ లింకులను పంపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా, ఆన్‌లైన్‌లో ముందుగా డబ్బులు చెల్లిస్తే గ్యారెంటీగా, అత్యవసరంగా గ్యాస్ సరఫరా చేస్తామని నమ్మబలికే సందేశాలు వస్తే అవి కచ్చితంగా సైబర్ మోసాలేనని గ్రహించాలని ప్రజలకు సూచించారు. ఇలాంటి అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదని సూచించారు. సిలిండర్ బుకింగ్ లేదా ఆన్‌లైన్ చెల్లింపుల కోసం గ్యాస్ కంపెనీల అధికారిక వెబ్‌సైట్లను లేదా అధీకృత గ్యాస్ ఏజెన్సీలను మాత్రమే ఆశ్రయించాలని అన్నారు. ఆకర్షణీయమైన ఆఫర్లు చూసి గుర్తుతెలియని వ్యక్తులకు మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని సూచించారు. నకిలీ వెబ్‌సైట్లలో వివరాలు నమోదు చేయడం ద్వారా మీ వ్యక్తిగత, ఆర్థిక సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి బ్యాంక్ ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని సజ్జనార్ పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా ఇలాంటి సైబర్ మోసాలకు గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కి కాల్ చేయాలని లేదా http://cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# గ్యాస్ కష్టాలు.. కట్టెల పొయ్యిపై కష్టపడుతున్న 'పిస్తా హౌస్'!

మార్చ్ 11,(తెలంగాణ పత్రిక) నగరంలోని హోటళ్లలో ప్రస్తుతం ఎల్పీజీ కొరత ఏర్పడింది. గల్ఫ్ సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా చమురు సరఫరా దెబ్బతినడంతో కేంద్రం కమర్షియల్ సిలిండర్ల సరఫరాపై ఆంక్షలు విధించింది. దీనివల్ల నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు గ్యాస్ దొరకక అల్లాడుతున్నాయి. రంజాన్ మాసం కావడంతో హైదరాబాద్‌కే ప్రత్యేకమైన 'హలీం' మెనూ నుంచి తొలగించకుండా ఉండేందుకు ప్రముఖ రెస్టారెంట్ 'పిస్తా హౌస్' సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. గ్యాస్ సిలిండర్ల కొరతను అధిగమించేందుకు పిస్తా హౌస్ యాజమాన్యం తమ వంటశాలల్లో మళ్ళీ పాత కాలపు పద్ధతిలో కట్టెల పొయ్యిలను రంగంలోకి దించింది. అత్యాధునిక గ్యాస్ స్టౌల స్థానంలో పెద్ద పెద్ద కట్టె మోపులతో 'భట్టీ'లను ఏర్పాటు చేసి, హలీం మరియు ఇతర వంటకాలను సిద్ధం చేస్తోంది.

# అన్న మాట ప్రకారం.. 15 రోజుల్లోనే





**– డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మలతో కలిసి వెలుగుమట్ల నిర్వాసితులకు పట్టాల పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**

మార్చి 11( తెలంగాణ పత్రిక)

కబోదుల' పాలనలో పేదోడి ఘోష.. 'ఇందిరమ్మ' రాజ్యంలో పట్టాల పండుగ కూల్చినోళ్లే నీతులు చెబుతారా?.. విపక్ష నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు పగటి కలలు కనకండి.. 'రెడ్ బుక్' రాసే నైతిక హక్కు మీకు ఎక్కడుంది? అంటూ ఘాటు విమర్శలు. ఖమ్మం : రాజకీయం అంటే గద్దెనెక్కి దొరతనం చేయడం కాదు.. పేదోడి కన్నీరు తుడవడం. ఈ నెల 1వ తేదీన ఇదే వేదిక మీద నుంచి హామీ ఇచ్చాను.. 15 రోజుల్లోపు మీ సమస్య పరిష్కరిస్తానని. అన్న మాట ప్రకారం, ఇచ్చిన గడువు కంటే ముందే బాధితులుగా ఉన్న నా కుటుంబ సభ్యులను లబ్ధిదారులుగా చూడటం నాకెంతో గర్వంగా ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు." బుధవారం ఖమ్మం ఐడిఓసిలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన 311 మంది వెలుగుమట్ల నిర్వాసితులకు ఇండ్ల పట్టాలు, మంజూరు పత్రాలను అందజేశారు.కళ్లుండి చూడని కబోదులు! గత ప్రభుత్వ పదేళ్ల వైఫల్యాలపై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు.2017 నుంచి ఈ ఆడబిడ్డలు తాగడానికి నీళ్లు లేక, పాములు, జెర్రుల మధ్య నరకం అనుభవిస్తుంటే గత ప్రభుత్వానికి కళ్లు కనపడలేదా? కళ్లుండి చూడలేని కబోదుల్లా వ్యవహరించారు. 2023లో ఇదే కాలనీని కూల్చేయడానికి ప్రయత్నించినప్పుడు పేదలు మిమ్మల్ని ప్రతిఘటిస్తే తోకముడుచుకుని వెళ్లిన మీరు, ఈరోజు పేదోడి గురించి అవాకులు చెవాకులు పేలుతారా? మీకు ఆ నైతిక హక్కు ఎక్కడుంది?" అని మండిపడ్డారు.పగటి కలలు.రెడ్ బుక్' హెచ్చరికలు! ప్రతిపక్ష నేత 'రెడ్ బుక్' రాస్తాననడంపై పొంగులేటి ఎద్దేవా చేస్తూ ఘాటుగా స్పందించారు. చీకటి పడకముందే ఎండలో పగటి కలలు కంటున్నారు. నేను ముఖ్యమంత్రినని, కాబోయే ముఖ్యమంత్రినని ఊహల్లో ఊగిసలాడకండి. మీ రెడ్ బుక్కులు రాసేదో. మీరు వచ్చిన తర్వాత కక్షలు చూపించే కార్యక్రమమో.. అసలు అటువంటి అవకాశం తెలంగాణ ప్రజలు మీకు ఇవ్వరు. మీ పగటి కలలు కలలుగానే మిగిలిపోతాయి. మీ దొరల పోకడలు ఇక సాగవు" అని హెచ్చరించారు.అర్హతే మా ప్రామాణికం. రాజకీయ కక్షసాధింపులు ఉండవని మంత్రి స్పష్టం చేశారు. చివరికి మా మీద దుమ్మెత్తి పోసిన వాళ్లయినా సరే.. వారు నిజంగా అర్హులై ఉంటే చాలు, కడుపున పెట్టుకుని వారికి పట్టాలు ఇచ్చాం. ఇది పేదోడి దీవెనలతో వచ్చిన ప్రజా ప్రభుత్వం. 311 మందికి ఇక్కడే స్థలంతో పాటు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఉన్న మరో 101 మందికి వారి వారి గ్రామాల్లోనే ఇందిరమ్మ మంజూరు పత్రాలు పంపామన్నారు. పేదోడి సొమ్ము దోచుకున్న కేటుగాళ్లు ఎంతటి వారైనా సరే.. ఉక్కుపాదంతో తొక్కి, ఆ సొమ్మును తిరిగి ఇప్పించాలని సీపీకి స్పష్టమైన ఆదేశాలిచ్చారు.యుద్ధ ప్రాతిపదికన మోడల్ కాలనీ కేవలం పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకోమని, వారం రోజుల్లోనే తాగునీరు అందిస్తామన్నారు. రోడ్లు, డ్రైనేజీతో పాటు స్కూల్, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు యూత్ వింగ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా పసుపులేటి పవన్ నియామకం





మార్చి 11( తెలంగాణ పత్రిక)

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు శ్రీ జి. చెన్నయ్య గారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు వాసి అయిన శ్రీ పసుపులేటి పావన్ గారిని మాల మహానాడు యూత్ వింగ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా నియమించారు ఈ నియామక పత్రాన్ని ఈరోజు హైదరాబాద్‌లో అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు శ్రీ జి. చెన్నయ్య గారు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాల యువతను సంఘటితం చేస్తూ, వారికి మార్గనిర్దేశం చేయాలని సూచించారు. యువతను ప్రోత్సహిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మరియు మాల సమాజ అభివృద్ధి కోసం ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. మాల యువతలో చైతన్యం తీసుకువచ్చి, సమాజ బలోపేతానికి కృషి చేయాలని కూడా ఆయన తెలిపారు.ఈ నియామకం ఈ రోజు నుండి అమలులోకి వస్తుందని మరియు తదుపరి ఆదేశాలు వెలువడే వరకు అమలులో కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.రంజిత్ కుమార్ మంద యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.సుధాకర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జి. రమేష్ బాలకృష్ణ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# "కావూరి సాంబశివరావు" రాజకీయాల్లో, వ్యాపార రంగంలో మచ్చలేని నాయకుడు

**– మాజీ ఎంపీ నామ**

**– కావూరి మృతి పట్ల మాజీ ఎంపీ నామ తీవ్ర దిగ్భ్రాంతి**



మార్చి 11( తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ : బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన చిన్న మామయ్య అయిన మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎంపీ నామ ఉద్వేగానికి లోనయ్యారు. ఇటీవల నామ కావూరిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. త్వరగా కోలుకుంటారని భావించిన సమయంలో ఇలా జరగడం ఎంతో బాధాకరమని నామ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు, తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు. రాజకీయాల్లో, వ్యాపార రంగంలో ఎంతో అనుభవం గడించిన వ్యక్తి, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమైన వ్యక్తి ,రాజకీయాల్లో, వ్యాపారాల్లో మచ్చలేని నాయకుడే కాక కావూరి నామకు బంధుత్వాల్లో పెద్ద దిక్కుగా ఉండేవారని తెలిపారు. రాజకీయ రంగంలో అడుగుపెట్టిన నాటి నుండి కూడా కావూరి ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన అనుభవజ్ఞుడైన నాయకుడని, ఐదుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై, ఒకసారి కేంద్ర జౌళీ శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో ప్రజా సమస్యలను ధైర్యంగా ప్రస్తావిస్తూ దేశాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. తన దగ్గరకు సహాయం కోరి వచ్చిన ఎందరికో తన వంతు సహాయ సహకారాలు అందించారని, అంతే కాకుండా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన నిరంతరం పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందటంతో పాటు దశాబ్దాల పాటు రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడిగా కావూరి నిలిచారని నామ తెలిపారు. పారిశ్రామిక రంగం, మౌలిక వసతుల అభివృద్ధి విషయంలో కూడా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైందన్నారు. వ్యాపార, రాజకీయాల్లో ఆయన అనుభవం, దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం అనేక మందికి మార్గదర్శకంగా నిలిచిందని వెల్లడించారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు మరియు అభిమానులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని నామ ఉద్ఘాటించారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ఎమ్మెల్యే నాయిని నేడు 50,డివిజన్‌లో శంకుస్థాపన



మార్చి 11( తెలంగాణ పత్రిక)

50వ డివిజన్ జులైవాడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనే లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం మరియు స్థానిక అధికారుల ప్రజల సమస్యలతో ముందుకు నాయిని రాజేందర్ రెడ్డి. 1,17 కోట్ల నిధులతో రోడ్డు మరియు సైడ్ డ్రైనేజ్ నిర్మాణ ఈ సందర్భంగా గెలిచిన నాటి నుండి ప్రజల మధ్యలోనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే కృషి చేస్తున్నానని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని నా బాధ్యత అన్నారు 50వ డివిజన్‌లో ప్రారంభించిన పనులు ఆలస్యం కాకుండా గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు వేగవంతం చేయాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేశ్వర్లు కార్పొరేటర్ నెక్కొండ కవిత నెక్కొండ కిషన్ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ అప్సర్ పాషా రాంప్రసాద్ రమేష్ వెంకన్న అధికారులు ఈ రవి కుమార్ డి ఈ శ్రీకాంత్ ఏ ఈ ప్రవళిక మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి పట్టణం మాధురి ఫంక్షన్ హాల్ లో మరియు హనుమాన్ నగర్ లో





మార్చి 11( తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి మండలం, సదాశివుని పాలెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు గా వున్న శ్రీ మట్టా అజయ్ కుమార్ పదవి విరమణ సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి పట్టణం హనుమాన్ నగర్ లో మెట్టపల్లి మురళి, జగదీశ్వరి కుమార్తె చి ల సౌమ్య శ్రీ ఓనిలా అలంకరణ వేడుక కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన . MLA రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రిహాన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, కౌన్సిలర్ హకీమ్, మున్సిపల్ కౌన్సిలర్స్, నాయకులు రఫీ, హనుమాన్ నగర్ కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ పై దాడిని ఖండిస్తున్నాం

**– మలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య**



మార్చి 11( తెలంగాణ పత్రిక)

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోగల తలారి రాధాకృష్ణ షాప్ పై దాడి చేసి అతన్ని కొట్టి ఆటో పగలగొట్టి ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ అసభ్యకరమైన పదజాలాలతో కులం పేరుతో దూషించి దాడి చేసిన వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ చేసి రిమాండ్ పంపించాలని ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య డిమాండ్ చేశారు.

## కొమ్ము రమేష్ కు ఉగాది పురస్కారం-2026



మార్చి 11( తెలంగాణ పత్రిక)

రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వర మధురిమ కల్చరల్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఖమ్మం భక్తురామదాస్ కళాక్షేత్రంలో ఆయా రంగాలలో ప్రతిభ కనబరిచిన కవులకు గాయకులకు కళాకారులకు విద్యావేత్తలకు భరతనాట్యం కూచిపూడి రంగాల లో ప్రావీణ్యం సాధించిన కళాకారులకు మహిళా దినోత్సవం పురస్కరించు కొని మహిళలకు నారీశక్తి మరియు ఉగాది పండుగ సందర్భంగా ఉగాది పురస్కారాలు అవార్డులు అతిథులు రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ ఈసనపల్లి నగేష్ భవిష్య విద్యాసంస్థల అధినేత రామ్ రెడ్డి వివి రెడ్డి సంగీత నాట్యాలయం రమణ తదితరుల అతిథుల చేతుల మీదుగా కొమ్ము రమేష్ ను శాలువా మెమొంటో సర్టిఫికేట్ కలర్ రత్న బిరుదు అవార్డుతూ సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా కొమ్ము రమేష్ మాట్లాడుతూ ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచిందని రానున్న రోజుల్లో మరిన్ని పురస్కారాలు అవార్డులు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు ఈ సందర్భంగా కొమ్ము రమేష్ కి ఉగాది పురస్కారం 2026 కళా రత్న అవార్డు రావడం పట్ల కవులు కళాకారులు స్నేహితులు శ్రేయోభిలాషులు కళాపోషకులు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అసలు దొంగలను వదిలేసి కిరాయికి వెళ్లిన ఆటో డ్రైవర్‌పై కేసు పెట్టిన తిరుమలాయపాలెం పోలీసులు



మార్చి 11( తెలంగాణ పత్రిక)

తిరుమలాయపాలెం మండలం పరిధిలో గత నెలలో జరిగిన మోటార్ దొంగతనాల కేసులో అక్రమంగా ఆటోడ్రైవర్ అయిన నా కొడుకుని కేసులో ఇరికించి జైలుకు పంపించారని బాధిత కుటుంబం ఆవేదన వెల్లబుచ్చినారు తిరుమలాయపాలెం మండలంలో పోలీసులు వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా మారింది. అసలు దొంగలను పట్టుకోవాల్సిన స్థానంలో కిరాయికి వెళ్లిన ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి జైలుకు పంపించారని బాధితుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.గుగులోత్ శిరీష నివాసం బచ్చోడు తండ గ్రామం తిరుమలాయపాలెం మండలం ఖమ్మం జిల్లాలో గత నెలలో జరిగిన మోటార్ దొంగతనాల కేసులు సుమన్, దేవ్ సింగ్, రవి, రమేష్, ప్రసాద్, అను వ్యక్తులు బంధం పల్లి గ్రామానికి చెందిన బోరు మోటర్లు దొంగతనం చేసినారు ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నటువంటి నా కొడుకుకు మధ్యరేత్రి నిద్రిస్తున్న నా కొడుకును నవీన్ కు వేరే చోటకు వెళ్లాలని ఆటో కిరాయికి కావాలని ఫోన్ చేయటంతో కిరాయి వస్తుంది గాని వెళ్ళినాడు వారు దొంగతనం చేసిన విషయం నా కుమారునికి తెలియదు అని మోటార్ దొంగిలించిన విషయం తెలిసిన వారు సదరు దేవ్ సింగ్ రమేష్ గుగులోత్ రవి గూగుల్ ప్రసాద్ పై కేసు పెట్టడం జరిగింది. కానీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు కేవలం ఆటో కిరాయి కోసం వెళ్లిన నా కుమారుడిపై అకారణంగా కేసులు బనాయించి జైలుకు పంపిన ఇప్పుడు రామ్మూర్తి అనే కానిస్టేబుల్ దొంగతనం చేసిన వారిపై ఎలాంటి కేసులు పెట్టకుండా ఏ తప్పు చేయని నా కుటుంబం కుమారుడిపై కేసు పెట్టి నన్ను ఇబ్బందుల పాలు చేస్తున్నాడని బాధితుడి తల్లిదండ్రులు ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. మోటర్లు దొంగతనం చేసిన నిందితులను పట్టుకోవాల్సిన పోలీసులు, సంబంధం లేకపోయినా తమ కుమారుడిని అన్యాయంగా కేసులో ఇరికించి జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితుడి తల్లి మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌లో తాము ఫిర్యాదు చేయడానికి వెళ్లినప్పుడు కానిస్టేబుల్ రామ్మూర్తి మహిళ అని కూడా చూడకుండా నోటికి వచ్చినట్లుగా అసభ్యంగా మాట్లాడాడని ఆరోపించారు. అంతేకాకుండా, తనతో శారీరకంగా సహకరిస్తే తన కుమారుడిపై ఉన్న కేసులను తొలగిస్తానని చెప్పి వేధింపులకు గురిచేశాడని పేర్కొన్నారు. తాను ఆ ప్రతిపాదనను తిరస్కరించడంతోనే తమ కుమారుడిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని, దొంగిలించబడిన మోటార్ల కు సంబంధించి మీరు మోటర్లు కొనుక్కొచ్చి ఇస్తే మీపై ఎలాంటి కేసులు పెట్టబోమని రామ్మూర్తి కానిస్టేబుల్ చెప్పినాడు బాధిత మహిళ కొడుకులు రక్షించుకునేందుకు అక్కడ ఇక్కడ తిప్పల బడి మోటర్లు కొనుక్కొచ్చి ఇచ్చినప్పటికీ అయినా సరే తన మాట తిరస్కరించిందనే నెపంతో బాధితుడు పై నేలకొండపల్లిలో రెండు కేసులు కూసుమంచిలో రెండు కేసులు తిరుమలయపాలెంలో ఏడు కేసులు పెట్టి జైలుకు పంపించినాడని బాధితురాలు ఆరోపించారు.ఇప్పటికైనా ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల స్తంభాద్రి హాస్పిటల్స్ ఖమ్మం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్కేల్స్ పంపిణీ





మార్చి 11( తెలంగాణ పత్రిక)

తిరుమలయపాలెం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే విధంగా పరీక్ష ప్యాడ్స్, స్కేల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్తంభాద్రి హాస్పిటల్స్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పిండిప్రోలు, తెట్టెలపాడు, జల్లేపల్లి, సుబ్లేడు, బీరోలు , బచ్చోడు పైనంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థు లకు పరీక్ష ప్యాడ్స్ స్కేల్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు బోర్డు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ హైడ్రోజన్ ప్రణాళికల పై కేంద్రాన్ని ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి


మార్చి 11( తెలంగాణ పత్రిక)

2050 నాటికి నెట్ జీరో కార్బన్ లక్ష్యాలకు అనుగుణంగా జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను విస్తరించే ప్రణాళిక ఉందా? గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాటుకు సాధ్యమైన ప్రదేశాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందా? లిఖితపూర్వక సమాధానచ్చిన కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ న్యూఢిల్లీ: దేశంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి విస్తరణ, ప్లాంట్ల ఏర్పాటు, పర్యావరణ ప్రభావాలపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ విస్తరణకు సంబంధించి పలు అంశాలపై వివరాలు కోరారు. దీనికి కేంద్ర విద్యుత్, కొత్త పునరుత్పాక ఇంధనం శాఖల సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

**జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ద్వారా.**

భారత్‌ను గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వినియోగం, ఎగుమతుల్లో ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. 2030 నాటికి దేశంలో సంవత్సరానికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో చర్యలుకొన సాగుతున్నామని మంత్రి వివరించారు. SIGHT పథకం ద్వారా ప్రోత్సాహకాలు 'స్ట్రాటజిక్ ఇంటర్వెన్షన్స్ ఫర్ గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్ కార్యక్రమం కింద గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 18 కంపెనీలకు సంవత్సరానికి 8.62 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి అనుమతులు ఇచ్చినట్లు వెల్లడించారు.

**గ్రీన్ అమోనియా సరఫరా ప్రణాళిక.**



సౌర శక్తి కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా దేశవ్యాప్తంగా 13 ఎరువుల యూనిట్లకు సరఫరా చేసే విధంగా సంవత్సరానికి 7.24 లక్షల మెట్రిక్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ లేదా గ్రీన్ అమోనియా ప్లాంట్ల స్థలాల ఎంపిక ఆయా కంపెనీల వాణిజ్య అవసరాల ఆధారంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక శక్తితో నీటిని ఎలెక్ట్రోలిసిస్ విధానంలో ఉపయోగించి గ్రీన్ హైడ్రోజన్ లేదా గ్రీన్ అమోనియా తయారు చేసే ప్రామాణిక యూనిట్లకు పర్యావరణ ప్రభావ అంచనా నోటిఫికేషన్2006 ప్రకారం ముందస్తు పర్యావరణ అనుమతి అవసరం లేదని కేంద్ర పర్యావరణ శాఖ స్పష్టం చేసినట్లు తెలిపారు.జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ప్రధాన లక్ష్యాలు, భారత్‌ను గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వినియోగం, ఎగుమతుల్లో ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దడం, 2030 నాటికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం, పునరుత్పాదక శక్తి వినియోగం పెంపు, కార్బన్ ఉద్గారాల తగ్గింపు ఉన్నట్లు కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

## వేములపల్లి గ్రామ పరిధిలోని ఉపాధి హామీ నర్సరిలో అగ్నిప్రమాదం





**- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

వేములపల్లి, మార్చి 11( తెలంగాణ పత్రిక)

వేములపల్లి గ్రామ పరిధిలోని ఉపాధి హామీ పథకంలో భాగంగ నాటడానికి పెంచేటేటువంటి నర్సరీలో అగ్ని ప్రమాదం జరిగింది.ఈ ఘటన ఆలస్యంగ వెలుగులోకి రావడం గమనార్హం. వివరాలోకి వెళితే మంగళవారం నర్సరీ ప్రాంతానికి అటుగా వెళ్లిన గ్రామ పంచాయతీ సిబ్బంది అగ్నిప్రమాద ఘటనను గ్రహించి తమ పై అధికారులకు సమాచారం అందించారని విశ్వసనీయ సమాచారం.విషయం తెలుసుకోగానే స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వర్లు, ఏపీఓ శ్రీనివాసరెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రవణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ తులసి అక్కడికి చేరుకుని ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి మంటలు ఆర్పి వేయడం జరిగిందని సమాచారం.ఇంత జరిగినా కానీ ఈ విషయాన్ని బయటకి పొక్కకుండా ఉంచడం స్థానిక ప్రజలకు పలు అనుమానాలకు తావిస్తుంది.దీనిపై వివరాల కోసం స్థానిక పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేయగ స్పందించక పోవడంతో వెంటనే ఏపీవో శ్రీనివాస్ రెడ్డినకి ఫోన్ చేసి వివరణ కోరగ అగ్ని ప్రమాద సంఘటన సిబ్బంది ద్వారా తమకు తెలవగానే సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని తాము అక్కడికి వెళ్లేసరికి స్థానిక అధికారులు మరియు సర్పంచ్ ఫైర్ సిబ్బందితో మంటలు ఆర్పి వేశారని అన్నారు,అగ్ని ప్రమాదంలో ఏడు నుండి ఎనిమిది వందల చెట్ల వరకు అగ్ని వేడికి నష్టపోయినట్టు పైన కట్టినటువంటి నెట్టు మరియు కూలీల ఖర్చుతో కూడి పది నుండి 15వేల రూపాయల వరకు నష్టపోయినట్టు తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే స్థానిక గ్రామ సెక్రెటరీ స్థానిక పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చారని ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేక ప్రమాదమా అనేదాన్ని పోలీసు లు విచారణ చేస్తున్నారని తెలిపారు.

## దళిత తలారి రాధాకృష్ణ పై దాడిని ఖండిస్తూ

**- స్పందించిన సిఐ. దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు కేసు నమోదు**

మార్చి 11( తెలంగాణ పత్రిక)



ఖమ్మం రూరల్: ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ సమీపాన దళితుడు తలారి రాధాకృష్ణ, బంధువులపై షాప్ పై దౌర్జన్యం చేసి గేటును ధ్వంసం చేసి అద్దాలు పగలగొట్టి కుల దూషణ బూతు పురాణం చేయి చేసుకోవటం ఆటో ధ్వంసం చేసిన దుండగులని తక్షణమే ఎఫ్ఐఆర్ చేయాలని మాల మహానాడు జేఏసీ నాయకులు రూరల్ పిఎస్ సిఐ కలవటం జరిగింది తక్షణమే సిఐ స్పందించి దుండగలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు జేఏసీ నాయకులు మాట్లాడుతూ పోలీస్ వారికి జై భీమ్ అదే విధంగా వారిని వెంటనే రిమాండ్ కు పంపాలని కోరడం జరిగింది తలారి రాధాకృష్ణ పై దాడిని ఖండిస్తూ మాల మహానాడు జేఏసీ నాయకులు దళిత ఉద్యమ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం, ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్, జై భీమ్ నారమళ్ళ వెంకన్న, తొగరు భాస్కర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను, కొప్పుల లక్ష్మీనరసింహారావు, కుమ్మరి వీరబాబు, చింతపల్లి వెంకటేశ్వర్లు, కాశీమల్ల వెంకటేశ్వర్లు (మున్నాభాయ్) గాదరి బాబు, బిందె రమేష్, కరాటే వేణు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143